




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 68 | వెల : 4 | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

## ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
ఎన్డీ పక్షాన పలువురు సిఎంలు
డిప్యూటీ సిఎంలు హాజరు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:**దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవ ర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయి ంచారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్ట హాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్ర మంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయలుదేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు.

# ఎన్నిక ఏదైనా విజయం మనదే

## ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ

### ఎన్‌డిఎ నేతలకు బిజెపి మధ్యాహ్న విందు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:** ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏదైనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి..



## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి20:** నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు.

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

## నీటిపారుదల రంగాన్నిసర్వనాశనం చేశారు

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు
- బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్,ఫిబ్రవరి20:** ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వేలకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తోస్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు.

# కాళేశ్వరం కమిషన్ విచారణ

## గడువు 2నెలలు పొడిగింపు



**హైదరాబాద్,ఫిబ్రవరి20:**కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ పక్రియ ప్రారంభించింది. ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

## మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం

**హైదరాబాద్,ఫిబ్రవరి20:**వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రెస్ అకాడమి నిర్ణయించింది. తెలంగాణ మీడియా అకాడమీ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోనిమీడియా అకాడమీ భవనంలో ఛైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగ తులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'న్యూస్‌పేపర్స్ ఆర్కైవ్స్'ను కొనసాగించాలని పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె. ధర్మయ్య, ఐ అండ్ పిఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, హైదరాబాద్‌లోని దూర దర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే

## ప్రతి ఒక్కరూ ఇందుకోసం కృషి చేయాలి

### మంత్రి కొండా సురేఖ



**రంగారెడ్డి,ఫిబ్రవరి20:** దెబ్బతింటోన్న జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.. మన పర్యావరణం, నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. రంగారెడ్డి జిల్లా కన్హ శాంతి వనంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేసిన నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ -2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ 20, 21, 22 తేదీలలో రంగారెడ్డిలో మూడు రోజుల పాటు జరగనుందన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా ఈ జీవవైవిధ్య సదస్సు ఉపయోగపడుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, యువ సైంటిస్టులకు జీవ వైవిధ్యం కోసం పని చేయాలని మంత్రి సురేఖ కోరారు. తెలంగాణ ఎన్నో విధాలైన సహజమై ప్రాంతాలకు నెలవు, అడవులు, పచ్చిక బయళ్ళు, తడి నేలలు, వృక్షాలు, జంతువులు మన ప్రాంతంలో ఉన్నాయన్నారు. జీవవైవిధ్యం పర్యావరణ సమతుల్యతను సంరక్షించడం మన బాధ్యత? అందుకోసం సమిష్టి కృషి జరగాలన్నారు మంత్రి కొండా సురేఖ. ప్రపంచవ్యాప్తంగా మానవ తప్పిదం వల్ల మొక్కలు, జంతువులు అంతరించిపోయే దశలో ఉన్నాయని? అయితే, వాటి సంరక్షణ కోసం మానవులుగా మనమే కృషి చేయాలన్నారు. ఒక జాతి అంతరిస్తే దానిలోని జన్యుసంపద అంతరించినట్లే? జీవ వైవిధ్యపు నిజమైన విలువంతా జన్యువుల్లో నిక్షిప్తమై ఉంటుందని మంత్రి సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు, చాలా సంస్థలు జీవ వైవిధ్య సంరక్షణలోనూ దాన్నిప్రతిభావవంతంగా వినియోగించడంలోనూ నిమగ్నమై ఉన్నాయని కొండా సురేఖ స్పష్టీకరణ చేశారు.



## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి20:**యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శ నలక్ష్మీ నారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు.

# మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

## ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:**మిర్చిరైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు జల్‌జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను సరిగా ఉపయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్‌జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు.

పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై

# మోడీ ఆశ్చర్యం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:** ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చర్యపోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో
# ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి.

**నరసరావుపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** విద్యావంతుడు, ఎన్నారై విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంచేస్తున్న జనసేన నేతలు.మండల కేంద్రమైన కారంపూడి లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతుడు, ఎన్నారై విద్యాసంస్థల, అధినేత ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ని కోరుతూ, నరసరావుపేట పార్లమెంటు సమన్వయకర్త వడ్రానం బాబు ప్రచారం నిర్వహించారు. .ఆర్థిక వనరులు సరిగా లేని, విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టటానికి మన ముఖ్యమంత్రివర్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల కాలంలోనే మరలా ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం జరిగిందని, ఈ ఎన్నికలలో కూడా విద్యావంతులు మేధావులు కలిసికట్టుగా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కారంపూడి మండలంలో ఎమ్మెల్సీ ఓట్లు కలిగిన విలే కరులని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్ సిక్స్ న్యూస్ స్టేట్ బ్యూరో రిపోర్టర్ జోరిగే సైదా కోటేశ్వరరావు, ప్రజా పాలన రిపోర్టర్ సముద్రాల సాయి, యువతరం న్యూస్ రిపోర్టర్ గొల్లపూడి చిన్న వెంకటేశ్వర్లు, జోరిగే ఆంజనేయులు, ఆలపాటికి మొదటి ప్రాధాన్య ఇచ్చి ఓటు వేయమని అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త బొస్సా రామాంజనేయులు, కారంపూడి మండలం అధ్యక్షులు కేసన పల్లి కృష్ణ బాబు టౌన్ అధ్యక్షురాలు అధ్యక్షులు తెలగ లేని లక్ష్మయ్య .కామేపల్లి ఏడుకొండలు.కొండా పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పునాదికి మరో అడుగు
# ముందుకేసిన వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం.

**కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు అందజేత..**



**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 20** నిరుపేద విద్యార్థులకు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారా విద్యను అందించేందుకు భవిష్యత్తు పునాది తరాలకు విద్యను అందించేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఒక అడుగు ముం ఓదుకు వేసి కళాశాల నిర్మాణాన్ని చేప డుతున్న క్రమంలో అదే తరహాలో కొందరు దాతలు సహకరించి పేద విద్యార్థులకు భవి ష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండా లని కళాశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు అదే తరహాలో గురువారం నాడు వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం జన రల్ మేనేజర్ కేజీ ఆనంద్ మరియు ఫైనా న్షియల్ మేనేజర్ శ్రీనివాసరావు షాద్నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు నూతన జూనియర్ కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి అల్వాల్ రెడ్డి రవికుమార్ లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## రాజలింగమూర్తి హత్య.. సీఎం ఆరా!



**భూపాలపల్లి**భూపాలపల్లిలో నడిరోడ్డుపై రాజ లింగమూర్తి హత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐడీ విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుడు మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు బీఆర్ఎస్ కారణమని కేసు వేసిన సంగతి తెలిసిందే. కాగా భూవివాదమే హత్యకు కారణమని సమాచారం.

## రైతుబంధు అడుగుతే పాపమా ఏఈఓ
## మహేందర్ సస్పెండ్ చేయాలి రైతులు డిమాండ్

**రైతు బంధువు అడుగుతే పెట్రోల్ పోసుకొని చనిపోండి దానికి ఒకటే పరిష్కారం పరిష్కారం**



**హత్నూర మండలం ఫిబ్రవరి 20 వాస్తవం**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల క్లస్టర్ పరిధిలో గల రైతు వేదిక కార్యాలయాన్ని కి వెళ్లిన రైతులకు చేదు అనుభవం ఎదురైంది. రైతుబంధు డబ్బులు రాలేదని అడిగినందుకు పెట్రోల్ పోసుకొని లేదా పురుగుల మందు తాగి చనిపోతే వస్తుందని వ్యవసాయం వస్తీర్ణ అధికారి ఏఈఓ మహేందర్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాసాల గ్రామం రైతులు తమ పంట పొలాల వద్ద పురుగుల మందు పెట్రోల్ బాటిల్ తో నిరసన తెలిపారు. రైతుబంధు డబ్బులు రాలేదని అడగడం తప్పు అని రైతులు మండిపడ్డారు ఉన్నత అధికారులు తనపై వెంటనే ఏఈఓ మహేందర్ పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. కాసాల రైతులు శ్రీనివాస్ గౌడ్ ప్రభుకృష్ణ ఎండి అఖిల్మల్లేశం మహేష్ కృష్ణ డిమాండ్ చేశారు.

# రామగుండానికి దాపరించిన శకుని కౌశిక హరి

**భారతంలో శకునిగా రామాయణంలో నారదుల హఇద్దరు కలిస్తే కౌశిక హరినాథ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళిస్వామి ప్రెస్ మీట్ లో ఫైర్**



**20బిఫిబ్రవరిన్యూస్ 9 పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** రామగుండానికి దాపరించిన శకుని కౌశిక హరి అని ఆయన మతి భ్రతిమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి అన్నారు ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి నమ్ముకున్న వాళ్ళని గంగలో కలుపుతున్న నారదుడు అని ఎద్దేవా చేశారు నారదుడిలో పుల్లలు పెట్టడంలో ఆయనకు ఆయనే సాటి అని సెటైర్లు వేశారు ఇప్పటివరకు వారు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని చౌరస్తాకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు ఎయిర్టెల్ రాజేష్ దొంగ అని లక్ష రూపాయలకు రాయిలు తీసుకుంటానని ఆరోపించారు బసంత్ నగర్ కేశోరంసిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పర్మనెంట్ చేసిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ దే అని అన్నారు ఎన్నికల హామీ ప్రకారం ఇతర రాష్ట్రానికి చెందిన బీహార్ కార్మికులను వెలగొట్టి ఇక్కడ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు పిసీ పటేల్ కంపెనీ కార్మికులకు ధర్నా చేస్తే యజమానులతో మాట్లాడి వారికి జీతాలు పెంచేయమని అన్నారు లక్ష్మీ నగర్ అభివృద్ధి చేస్తున్నామని మార్చి 15వ తేదీ వరకు అన్ని రోడ్లు డ్రైనేజీలు వాటర్ ఏర్పాటు చేసి వ్యాపారాలు అందు బాటులో తీసుకొస్తామని అన్నారు ఇంకా ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు బొంతల రాజేష్ తిప్పారు శ్రీనివాస్ పెద్దెల్లి ప్రకాష్ కుడుదల శివ యువజన విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను
# అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : టీడీపీ నేతలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలం లోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది మరియు పట్టభద్రుల తో మండల టీడీపీ నేతలు ఆత్మీయ సమావేశం గురువారం ఏర్పాటు చేశారు.టీడీపీ నేతలు పంగులూరి.అంజయ్య,పంగులూరి.పుల్లయ్య లు మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన జరగనున్న కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల లో కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం తో పాటు పెట్టుబడులు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన కు విశేష కృషి చేస్తున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఉన్నం లక్ష్మీనారాయణ,గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, బోల్నెడి శ్రీనివాసరావు, మునుగోటి సత్యనారాయణ, కటికాల బాలకృష్ణ మస్తానజాని, కొదడా ప్రభాకర్,శ్రీనివాసరావు, పంగులూరి. లక్ష్మయ్య,కర్నా సైదా రావు,శెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు


# రైతుబంధు అడుగుతే పాపమా ఏఈఓ
# మహేందర్ సస్పెండ్ చేయాలి రైతులు డిమాండ్

**రైతు బంధువు అడుగుతే పెట్రోల్ పోసుకొని చనిపోండి దానికి ఒకటే పరిష్కారం పరిష్కారం**

**హత్నూర మండలం ఫిబ్రవరి 20 వాస్తవం**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల క్లస్టర్ పరిధిలో గల రైతు వేదిక కార్యాలయాన్ని కి వెళ్లిన రైతులకు చేదు అనుభవం ఎదురైంది. రైతుబంధు డబ్బులు రాలేదని అడిగినందుకు పెట్రోల్ పోసుకొని లేదా పురుగుల మందు తాగి చనిపోతే వస్తుందని వ్యవసాయం వస్తీర్ణ అధికారి ఏఈఓ మహేందర్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాసాల గ్రామం రైతులు తమ పంట పొలాల వద్ద పురుగుల మందు పెట్రోల్ బాటిల్ తో నిరసన తెలిపారు. రైతుబంధు డబ్బులు రాలేదని అడగడం తప్పు అని రైతులు మండిపడ్డారు ఉన్నత అధికారులు తనపై వెంటనే ఏఈఓ మహేందర్ పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. కాసాల రైతులు శ్రీనివాస్ గౌడ్ ప్రభుకృష్ణ ఎండి అఖిల్ మల్లేశం మహేష్ కృష్ణ డిమాండ్ చేశారు






## వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

**కామారెడ్డి,ఫిబ్రవరి20:** కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వందశాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్ళ చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు.ఇంటి పన్నులు డ్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్ల చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయనున్నారు.

**సిఎంరేవంత్ రెడ్డి నారాయణ పేట్ పర్యటన ఏర్పాట్లను**
## పరిశీలించిన సిఎం కార్యక్రమ ఇంచార్జ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**(షాద్ నగర్ న్యూస్ 9)** రేపు నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక శాసన సభ్యులు పర్ణికా రెడ్డి, వంశీకృష్ణ, వాకాటి శ్రీహరి లతో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రేపటి కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

# ఢిల్లీ సీఎం గా రేఖ గుప్త... కార్పొరేటర్ నుంచి
# సీఎం వరకుంఖా గుప్తా విజయయాత్ర

**శుభాకాంక్షలు తెలియ చేసిన రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్**



**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 20** రాజకీయ అనుభవం లేకపోయినా, ప్రజాసేవే తన బలంగా నిలిపుకున్న రేఖా గుప్తా, ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా కూడా పనిచేయలేదు. కానీ విద్యార్థి దశలోనే %ూదీవూ% ద్వారా రాజకీయ ప్రవేశం చేసి, బీజేపీలో కీలక నేతగా ఎదిగారు.పితంపుర కౌన్సిలర్గా, షాలీమార్ బాగ్-బి కార్పొరేటర్గా విజయాలు సాధించి, ప్రజల నమ్మకాన్ని పొందారు. 2015, 2020లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడినా, 2025లో 29,000 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆమె, పదవులకతీతంగా ప్రజల్లో ఉండే నాయకురాలిగా గుర్తింపు పొందారు. ప్రజాసేవ పట్ల ఆమె నిబద్ధత, పార్టీపై ఉన్న విశ్వాసమే ఆమెను ముఖ్యమంత్రి స్థాయికి తీసుకువచ్చాయి. "కార్పొరేటర్గా మొదలైన ప్రయాణం.. ముఖ్యమంత్రిగా నిలిచిన ఘనత!"

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు
# కోసం ఇంటింటి ప్రసారం



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం విసన్నపేట గ్రామ పంచాయితీలో తిరువూరు శాసనసభ్యులు డాక్టర్ కొలికపూడి శ్రీనివాసరావు మరియు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)ఆదేశాలతో విస్సన్నపేట గ్రామం పంచాయితీలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి పార్టీల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపే లక్ష్యంగా పని చేస్తూ నమూనా పత్రాల ద్వారా వివరిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి కి వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతూ విస్సన్నపేటలో యంఎల్సి ఓటర్లు ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని జీవన ప్రమాణాలు మెరుగు పడాలి అంటే రాజేంద్ర ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంచుతు ఓటర్లను కలవటం జరిగింది ఈ కార్యక్రమంలో విస్సన్నపేట గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్ కు ముఖ్య
# ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్



**వరంగల్ :** కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు మరియు సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ గారిని ఆహ్వానించినట్లు కె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. గురువారం హైదరాబాదులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ వద్దకు వెళ్లి ఆహ్వాన బ్రోచర్ అందజేశారు. ప్రొఫెసర్ జి.హర గోపాల్ తప్పకుండా జాతీయ సెమినార్ కు హాజరవుతానని అన్నారని డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు.ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ , డాక్టర్ వాడపల్లి నాగరాజు , రీసెర్చ్ స్కాలర్స్ అంకెళ్ల శంకర్ , కలిపికొండ వినోద్ తదితరులు ఉన్నారు.

# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు..రూ,, 2,10,000/- జరిమానా

**ఖమ్మం :** ఇంటి బయట ఆడుకుంటున్న పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితులకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధిస్తూఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి గారు గురువారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2021 ఫిబ్రవరి 7 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాయమాటలతో బలవంతంగా మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో %జతీ. చీశీ. 70/2021.ూజ్రూూజూూ .198/2021.ఖ/ూ 376ూదీ,366,294(ఎ),323,506,109 ూజ ఆ ూవఎ.4 ఆ 17 శీట్రూూజూ% యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు ఈ కేసు విచారించిన జడ్జి గారు.. బాలిక కిడ్నాప్ లైంగికదాడికి పాల్పడిన %ూ%1 నిందుతుడు కాలేపల్లి సంపత్ 25 సం,, (ఆటో డ్రైవర్, రమణగుట్ట ఖమ్మం) సహకారించిన %ూ%2 నిందుతుడు పసువుల నవీన్ 25 సం,, (పెయింటర్, మంచికంటి నగర్, ఖమ్మం ) లకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధించారని తెలిపారు. ఈ సందర్భంగా కీలకమైన కేసులోని నిందుతులు నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్, ఇన్స్పెక్టర్ వెంకన్న బాబు, (ప్రస్తుతం డిఎస్పీ ఇంటిలిజెన్స్) ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్పూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్ష్యంచారు.

# ఇవాళ కాకినాడ నుంచి కుంభమేళాకు వెళ్తున్నారా ? ఇది మీకోసమే..!



**కాకినాడ :**దక్షిణ మధ్య రైల్వే ఏపీ నుంచి కుంభమేళాకు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ప్రయాణికుల సౌలభ్యం కోసం వీటి సమయాల్ని ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇందులో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో మరో ప్రత్యేక రైలు సమయాన్ని మారుస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. ఇవాళ కాకినాడ టౌన్ నుంచి కుంభమేళా కోసం ఆజం ఘర్ కు వెళ్లే ప్రత్యేక రైలు సమయం మారింది.ఇవాళ రాత్రి 8 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి కుంభమేళా కోసం ఆజంఘర్ కు వెళ్లే ప్రత్యేక రైలును రీషెడ్యూల్ చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. రైలు నంబర్ 07085 ఇవాళ రాత్రి 8 గంటలకు కాకినాడ టౌన్ స్టేషన్ లో బయలుదేరి రేపు ఆజంఘర్ కు వెళ్లాల్సి ఉంది. దీన్ని రేపు ఉదయం 11 గంటలకు కాకినాడ టౌన్ స్టేషన్ లో బయలుదేరేలా రీషెడ్యూల్ చేశారు. దీని వెనుక ఓ కారణం ఉంది.దక్షిణ మధ్య రైల్వే ప్రకటన ప్రకారం ఈ ప్రత్యేక రైలులో ఓ బోగీ మరో రైలుతో అనుసంధానం అయి ఉంది.ఆ రైలు ఆలస్యంగా నడుస్తుండటం వల్ల ఈ రైలు సమయాన్ని సైతం రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. దీంతో కాకినాడ టౌన్–ఆజంఘర్ కుంభమేళా ప్రత్యేక రైలు రేపు ఉదయం అంటే శుక్రవారం ఉదయం 11 గంటలకు కాకినాడలో బయలుదేరనుంది. అలాగే కాకినాడ నుంచి ఆజం ఘర్ వరకూ మధ్యలో ఎక్కే ప్రయాణికులు సైతం ఈ మార్పును గమనించాల్సి ఉంటుంది. రైల్వే అధికారిక వెబ్ సైట్ లేదా యాప్ లో కచ్చితమైన ట్రైన్ రన్నింగ్ సమయం చూసుకుని రైలు ఎక్కాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు.

# కర్నూలులో బెంచ్ ఏర్పాటు పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**కర్నూలు:**కర్నూలులో బెంచ్ ఏర్పాటుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖకు తామేమీ కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. బెంచ్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు న్యాయమూర్తులతో కమిటీ వేశామని పేర్కొంది. ఆ కమిటీ నిర్ణయం వెల్లడించే వరకు వేచిచూడాలని హైకోర్టు స్పష్టంచేసింది.కర్నూలులో హైకోర్టు బెంచ్కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ప్రభుత్వంలో కసరత్తు మొదలైంది. ఇప్పటికే ఈ మేరకు హైకోర్టుకు లేఖ రాసింది. కర్నూలులో బెంచ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్ సైతం ప్రతిపాదనలు సిద్ధం చేసారు. కాగా, హైకోర్టులో కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయవాదులు తాండవ యోగేశ్, తురగా సాయిసూర్య వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణకు వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్ విచారణ సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది. కమిటీ నివేదికకర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించేందుకు న్యాయమూర్తు లతో కమిటీ వేశామని గుర్తు చేసింది. అది నిర్ణయం వెల్లడించే వరకు వేచిచూడాలని హైకోర్టు స్పష్టంచేసింది. కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరూ ఊహించలేరు కదా అని వ్యాఖ్యానించింది. ఆ నివేదికను ఫుల్ కోర్టు ముందుపెట్టి బెంచ్ ఏర్పాటుపై ఓ నిర్ణయానికి వస్తామని వెల్లడించింది. గుంటూరులో హైకోర్టు బెంచ్ కోసం 1993లో న్యాయవాదులు 103 రోజులపాటు ఆందోళన చేసిన విషయాన్ని గుర్తు చేసిన పిటీషన్..ఆ సమయంలో బెంచ్ ఏర్పాటును అప్పటి సీజే తిరస్కరించారని కోర్టుకు వివరించారు.తుది నిర్ణయం కాదుఏపీ న్యాయశాఖ కార్యదర్శి గతేడాది అక్టోబరు 28న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు రాసిన లేఖలో ప్రస్తావించారని వివరించారు. ఈ లేఖను పరిశీలిస్తే బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి, కార్యదర్శి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లుగా ఉందని.. ఇది న్యాయవ్యవస్థ అధికారంలో జోక్యం చేసుకోవడ మేనని అన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. ముఖ్యమంత్రి, న్యాయశాఖ కార్యదర్శి నిర్ణయాలకు తాము కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందో, లేదో అధ్యయనం చేస్తామని వెల్లడించింది. ఇతర రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయో నివేదిక తెప్పించుకున్నామని పేర్కొంది. బెంచ్ ఏర్పాటు విషయంలో స్వతంత్రంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది.




# ఫార్మా కంపెనీలో దొంగతనం.. అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 :** ఫార్మా కంపెనీల్లో పల్లాడియం కార్బన్ దొంగతనం చేసిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సంగారెడ్డి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గురువారం సదాశివపేట పోలీసు స్టేషన్ పరిధిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్–3 కంపెనీలో జరిగిన పల్లాడియం కార్బన్ దొంగతనం గురించి అరీన్ లైఫ్ సైన్సెస్ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ మజ్జి సూరప్పల నాయుడు ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, ఈ కేసు ఛేదించడానికి ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా సిసియస్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.దర్యాప్తు ప్రారంభించగా నూతన సాంకేతికత, టెక్నికల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా చేసుకొని మద్దికుంట చౌరస్తాలో ఆరుగురు నేరస్థులను పట్టుకొని, వారి వద్ద నుండి దొంగిలించబడిన 96 కిలోల పల్లాడియం కార్బన్ ను స్వాధీన పరుచుకోవడం జరిగింది. ఈ కంపెనీకి వచ్చి స్టోర్ మేనేజర్ అయిన ముక్కంటి రెడ్డిని కలిసి అతనికి డబ్బుల ఆశ చూపి మెటీరియల్ పూర్తి వివరాలు తెలుసుకొని ప్రసాద్ కు చెప్పగా, అతని గ్యాంగ్ సభ్యులు ఏ–2 ఏ–8 కంపెనీ నుండి సుమారు 120కిలోలు పల్లాడియం కార్బన్ దొంగలించినట్లు విచారణలో తేలింది. దీని విలువ మొత్తం సుమరు 4.5 కోట్లు ఉంటుందని తెలిపారు. ఈ కేసు చేదనలో కృషిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ అభినందించారు.

# హైదరాబాద్ వైద్యురాలి ప్రాణం తీసిన సరదా ఈత

**హైదరాబాద్ :**హైదరాబాద్ ఈత సరదా ఒక యువ మహిళా వైద్యురాలి ప్రాణం తీసింది.. పుట్టినరోజు వేడుకల కోసం వెళ్లిన విహారయాత్ర చివరకు విషాదంగా మిగిలింది. వివరాలలోకి వెళితే.. హైదరాబాద్‌కు చెందిన 27ఏళ్ల యువ వైద్యు రాలు అనన్య రావుకు ఈత అంటే సరదా. తన స్నేహితులు సాత్విక్, హషితలతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందకు ఆమె హంపీ టూర్‌కు వెళ్లారు.అక్కడ పర్యాటక ప్రాంతాల్లో విహరించి.. మంగళవారం రాత్రి నణాపుర గ్రామ ంలోని ఓ అతిథి గృహంలో బసచేశారు. బుధవారం మధ్యాహ్నం ఈత కొట్టేందుకు కొప్పల్ జిల్లాలోని తుంగభద్ర నదికి వెళ్లారు.



# బీఆర్ఎస్ కు నిద్ర లేకుండా చేసిన వ్యక్తి దారుణహత్య!

**భూపాలపలి:**బుధవారం సాయంత్రం తెలంగాణలోని భూపాలపల్లిలో జరిగిన ఒక హత్య రాజకీయ వర్గాల్లోనే కాదు.. అందరి అటెన్షన్ ఒక్కసారి ఈ క్రైం మీద పడేలా చేసింది. అలా అని హత్యకు గురైన వ్యక్తి ప్రముఖుడు కాదు. రాజకీయాల్లో పేరున్న వ్యక్తి అసలే కాదు. కానీ.. ఎందుకిలా? అంటే.. గతంలో అతను చేసిన ఒక కంప్లైంట్ అతడ్ని మిగిలినవారికి భిన్నంగా మార్చటమే కాదు.. ప్రత్యేక వ్యక్తిగా మార్చింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో (కచ్చితంగా అయితే తొమ్మిదిన్నరేళ్లు) గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటం ఒక మచ్చగా మారిన సంగతి తెలిసిందే.ఈ కుంగుబాటుకు ప్రభుత్వమే కారణమంటూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద కేసు వేసిన వ్యక్తే బుధవారం హత్యకు గురైంది. భూపాలపల్లికి చెందిన 47 ఏళ్ల రాజలింగమూరతిని నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. రోడ్డు మీద కాపుకాసి మరీ.. ఆయన్ను కత్తులు.. గొడ్డళ్లతో నరికి చంపారు. గతంలో భూతగదాల విషయమైన పలు కేసులు నమోదయ్యాయని.. ఈ హత్యలకు అదే కారణంగా భావిస్తున్నారు. రాజలింగమూర్తి విసయానికి వస్తే.. వార్డు మాజీ కౌన్సిలర్ నాగవెళ్లి సరళ భర్తగా స్థానికంగా సుపరిచితుడు. ఆమె 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరపు ఎన్నికయ్యారు.అయితే.. ఎన్నికైన కొన్ని నెలలకే ఆమెను బీఆర్ఎస్ నుంచి బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజలిం గమూర్తి స్వగ్రామం (ఫక్కీరుగడ్డ)లో జరిగిన ఒక శుభకార్యానికి హాజరైన..టూవీలర్ మీద భూపాలపల్లికి తిరిగి వస్తుండగా ఈ దారుణ హత్య చోటు చేసుకుంది. మంకీ క్యాపులు ధరించిన గుర్తు తెలియని వ్యక్తులు ఆయన్ను చుట్టుముట్టి.. ఒక్కసారిగా కత్తులు.. గొడ్డళ్లతో నరికారు. తలకు బలమైన గాయంతో పాటు.. కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చిన పరిస్థితి. ఈ ఘటనపై స్పందించిన స్థానికులు అతడ్ని ఆసుపత్రికి తరలిం చేసరికే ప్రాణాలు పోయినట్లుగా వైద్యులు పేర్కొన్నారు.గడిచిన రెండు దశాబ్దాలుగా వరంగల్ కు చెందిన ఒక ప్రముఖ లాయర్ ద్వారా భూ సమస్యల్ని పరిష్కరించే వారన్న పేరు రాజలిం గమూర్తికి ఉంది. ఇతడిపై గతంలో పలు కేసులు నమోద య్యాయి. ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బ తింటోందని సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కంప్లైంట్ చేశారు. అయితే.. తన భర్త హత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి.. మాజీ సర్పంచి బుర్ర చంద్రయ్య..వార్డు మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణంగా రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు.



# పవన్ బెటర్ షాక్ ఇచ్చిన వైఎస్సార్ మిత్రుడు



**అమరావతి:** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వైసీపీలోకి వస్తున్నారు అని విపరీతంగా ఇటీవల కాలంలో ప్రచారం సాగింది. ఆయన వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు. అంతే కాదు వైఎస్సార్ వల్లనే రెండు సార్లు ఎంపీగా పోటీ చేసి గెలిచారు. వైఎస్సార్ ఆంతరంగీకుల్లో ఆయన ఒకరు.అటువంటి ఆయన జగన్ కి ఎపుడూ ఎదురుగానే నిలిచి విమర్శలు చేస్తూ వచ్చారు. ఆయన కాంగ్రెస్ లోనే ఉంటూ జగన్ వైసీపీని స్థాపించినపుడు కూడా ఆ పార్టీ నుంచి విమర్శల బాణాలు సంధించారు. ఇక 2014 తరువాత రాజకీయాల నుంచి విరమించిన ఉండవల్లి తనదైన శైలిలో రాజకీయ విశ్లేషణలు చేస్తూ వస్తున్నారు.ఆయన చంద్రబాబు పాలననూ విమర్శించారు, జగన్ ఏలుబడిలో లోపాలనూ చెప్పారు. ఒక విధంగా ఆయన రాజకీయ విశ్లేషకుడిగానే ఉన్నారు. ఇక ఆయన వైసీపీలోకి వస్తారని ఆయన రాకతో మంచి వాగ్ధాటి కలిగిన వారి కొరత వైసీపీకి తీరుతుందని అంతా అనుకున్నారు.అయితే ఉండవల్లి వస్తారా అన్న డౌట్ అయితే అందరిలో ఉంది. దానికి ఉండవల్లి తనదైన వ్యాఖ్యలతో జవాబు ఇచ్చారు. ఆయన ఏపీకి ఆశాజ్యోతిగా పవన్ ని పేర్కొన్నారు. పవన్ వల్లనే ఏపీ అభివృద్ధి సాధ్యపడుతుందని విభజన హామీలు కూడా ఆయనే పరిష్కరిస్తారని చెప్పారు. తనకు పవన్ మీద ఎంతో నమ్మకం ఉందని అన్నారు. ఏపీకి న్యాయం చేసే విషయంలో పవన్ లో చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఆ విషయంలో చంద్రబాబు జగన్ ల కంటే కూడా పవన్ చాలా బెటర్ అని కితాబు ఇచ్చారు.దీనిని బట్టి చూస్తే ఉండవల్లి రాజకీయాల్లో జనసేనను సపోర్ట్ చేస్తున్నారు అన్న చర్చ మొదలైంది. అదే సమయంలో వైసీపీకి ఆయన ఆమడ దూరం అన్న మాట కూడా వినిపిస్తోంది. ఇక జనసేనలో ఉండవల్లి చేరుతారు అన్నది కూడా మరో రకమైన చర్చ సోషల్ మీడియాలో మొదలైపోయింది.అయితే ఉండవల్లి ఏడు పదులు దాటిన వయసులో ఉన్నారు. ఆయన తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాను అని చాలా కాలం క్రితమే చెప్పేశారు. ఆయన వస్తాను అంటే వైసీపీతో సహా అనేక పార్టీలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని కూడా అంటున్నారు. ఆయన ఏపీకి విభజన వల్ల అన్యాయం జరిగిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీకి పెద్దగా ఏమీ చేయలేదని కూడా ఉండవల్లి అంటున్నారు.విభజన హామీల గురించి కోరడంలో ఏపీలోని టీడీపీ వైసీపీ ప్రభుత్వాలు విఫలం చెందాయన్నది ఆయన భావనగా ఉంది అని అంటున్నారు. అందువల్ల పవన్ కళ్యాణ్ అయితే కచ్చితంగా ఏపీకి న్యాయం చేస్తారని ఆయన చెబుతున్నారని విశ్లేషిస్తున్నారు. మొత్తానికి ఉండవల్లి పవన్ సైడ్ తీసుకున్నారు అన్న మాట అయితే ఉంది. దాంతో ఆయన వైసీపీలో చేరేది ఉండదని స్పష్టమైందని అంటున్నారు.

# తెలంగాణలో మరో చర్లపల్లి రైల్వే స్టేషన్..

**హైదరాబాద్ :**తెలంగాణలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదాద్రికి కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది. ఇక్కడి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే చర్లపల్లి తరహాలో ఇప్పుడున్న వాటి కంటే అదనపు రైలు సర్వీసులు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.అమృత్ భారత్ కింద తెలంగాణలో సికింద్రాబాద్ సహా మలక్‌పేట్, మహబూబ్ నగర్, కామారెడ్డి, నిజామాబాద్, మల్కాజ్‌గిరి, ముదే?డ్, ఆదిలాబాద్, రామగుండం, కరీంనగర్, మహబూబాబాద్, హైటెక్ సిటీ, హఫీజ్‌పేట్, జహీరాబాద్, తాండూరు, భద్రాచలం రోడ్, హుప్పుగూడ, యాదాద్రి, ఖాజీపేట్ జంక్షన్, మధిర.. వంటి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం ఇదివరకే నిర్ణయించిన విషయం తెలిసిందే.మొదటి విడతలో ఆయా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుంది సంబంధిత మంత్రిత్వ శాఖ. దీనికోసం ఒక్కో రైల్వే స్టేషన్‌కు గరిష్ఠంగా 25 కోట్ల రూపాయలను కేటాయించింది కూడా. దీని ఆధారంగా అక్కడి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇందులో భాగంగా యాదాద్రి స్టేషన్ అభివృద్ధికి 24.45 కోట్ల రూపాయలను కేటాయించింది.దీనికి సంబంధించిన పనుల పురోగతిని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేశారు. ప్లాట్ ఫామ్‌పై నిర్మాణంలో ఉన్న షెడ్ల ఫొటోలను పోస్ట్ చేశారు. ఇప్పటిదాకా 38 శాతం పనులు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ప్లాట్‌ఫామ్ కాలమ్స్ నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఇక స్టేషన్ భవనం, అదనపు ప్లాట్ ఫామ్‌లు నిర్మాణ దశలో ఉన్నట్లు వివరించారు. దుబాయ్‌లో ఉద్యోగం చేయాలనుందా?.. హైదరాబాద్‌లో ఇంటర్వ్యూలు.. ఈ అర్హతలుంటే జాబ్ మీదే!"ఇదే అమృత్ భారత్ పథకం కింద సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సైతం పునర్నిర్మితమౌతోన్న విషయం తెలిసిందే. 700 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పనులు కొనసాగుతున్నాయి. మూడు దశల్లో పూర్తి కానున్నాయి. వచ్చే 40 సంవత్సరాల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్ తరహాలో కానుంది.



# రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆప్ ఎంపీ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం స్థానిక రాం లీలా మైదానంలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై ఆమె చేత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఆ పార్టీ అగ్రనేతలే కాదు.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సైతం హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సైతం హాజరయ్యారు. ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె.. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ దేవేంద్ర యాదవ్‌తో మాట్లాడుతోన్నారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాతోపాటు మీడియాలో వైరల్ అవుతోంది.గతేడాది మే, జూన్ మాసాల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికల్లో ప్రచారం నిర్వహించాలని.. ఆ క్రమంలో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ తీహాడ్ జైలులోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, సీఎం అరవింద్ కేజ్రీవాల్.. కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మేలో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన బెయిల్‌పై జైలు నుంచి విడుదలై.. ఇంటికి చేరుకున్నారు.ఆ కొద్ది రోజులకు రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్.. సీఎం కేజ్రీవాల్ నివాసానికి వెళ్లారు. అయితే ఏమైందో ఏమో కానీ.. తనపై సీఎం కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ దాడి చేశారని ఆరోపించారు. అంతేకాదు.. ఈ సమయంలో సీఎం కేజ్రీవాల్ తన నివాసంలోనే ఉన్నారని తెలిపారు. పార్టీకి చెందిన వివిధ అంశాలను చర్చించాలని.. అందుకోసం సీఎం కేజ్రీవాల్ నివాసానికి రావాలంటూ ఆయన పీఏ బిభవ్ కుమార్ తనను పిలిచారని ఎంపీ స్వాతి మలివాల్ తెలిపారు.అనంతరం ఆమె ఢిల్లీ పోలీసులకు ఇదే అంశంపై ఫిర్యాదు చేశారు. దీంతో బిభవ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందులోభాగంగా అతడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ ఘటన చోటు చేసుకున్న నాటి నుంచి ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌కు, ఆ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ మధ్య దూరం పెరిగింది. అనంతరం కేజ్రీవాల్‌పై పలు సందర్భాల్లో ఆమె తీవ్ర ఆరోపణలు సైతం గుప్పించిన విషయం విధితమే.మరోవైపు.. గతేడాది అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికల జరిగాయి. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు స్వాతీ మాలివాల్ మధ్య విభేదాలు మరింత పెరిగాయి. ఆ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీని ఒంటరిగా పోటీకి దింపడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి ఆయన ద్రోహం చేశారని ఆరోపించారు. ఆ ఎన్నికల్లో సైతం ఆప్ ఘోర ఓటమిని చవి చూసిన సంగతి తెలిసిందే. యమునా నదిలో నీటిని శుభ్రం చేస్తామంటూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కేజ్రీవాల్ అమలు చేయలేదని స్వాతి మలివాల్ ఆరోపించారు.ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. కేజ్రీవాల్ నివాసం ఎదుట ఆమె ఆందోళనకు దిగారు. దీంతో ఆమెను పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఇక ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ ఫలితాలపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణం చిత్రాన్ని ఆమె.. తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేశారు.అహంకారం వల్లే కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారని స్వాతీ మలివాల్ స్పష్టం చేశారు. ఇంకోవైపు.. కేజ్రీవాల్‌తో వైరం కొనసాగుతోంది.



# చిల్లర దేవుళ్లు... 'గ్రాడ్యుయేట్' ఎన్నికల్లో చిత్రాలు ..!

**గుంటూరు :**మరో వారం రోజుల్లో ఏపీలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. దీనికి సంబంధించి అభ్యర్థులు పట్టభద్రులైన ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. ఎక్కడికి వెళ్లినా.. అభ్యర్థులకు సమస్య వెంటాడుతోంది. మాకేంటి? అని చాలా మంది గ్రాడ్యుయేట్లు ప్రశ్నిస్తున్న తీరుతో అందరూ నివ్వెర పోతున్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ నేతలు చేసిన ఖర్చు అనధికారికంగా రూ.50 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. అయినా.. చాలా మంది ఓడిపోయారు.ఇక, ఇప్పుడు చదువుకున్నవారే... ఓటు వేయాల్సి రావడం.. వారంతా డబ్బులు ఆశించరన్న అభిప్రాయం.. పార్టీల్లో నెలకొంది. కానీ.. వైసీపీ ప్రధానంగా పోటీలో లేకపోయినా.. రెండు కీలక స్థానాల్లోనూ పోటీ చేసే వారి సంఖ్య మాత్రం ఎక్కువగా ఉంది. దీంతో ఎవరు గెలిచినా.. బొటా బొటి మెజారిటీ తప్ప.. పెద్దగా భారీ మెజారిటీ లభించే అవకాశం లేదు. దీంతో ప్రతి ఓటూ కీలకంగా మారింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 38 మంది అభ్యర్థులు పోటీలో



ఉన్నారు. టీడీపీ తరఫున మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ బరిలో ఉన్నారు.కానీ, ఈయనపై వైసీపీ పోటీ లేకపోయినా.. స్వతంత్రులు, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన వారు ఉన్నారు. దీనికితో డు.. వైసీపీ నాయకులు.. పరోక్షంగా కమ్యూనిస్టులకు మద్దతు ఇస్తున్నారన్న చర్చ జరుగుతోంది. ఫలితంగా.. ఇక్కడ ఓటుకు రూ.3000 నుంచి రూ.5000 వవరకు పలుకుతున్నట్టు టీడీపీలో నాయకుల మధ్య చర్చ సాగుతోంది. అయితే.. అంత ఇచ్చుకునే పరిస్థితి ఉందా? అనేది ప్రశ్న. ముఖ్యంగా పట్టభద్రులైన నిరుద్యోగుల నుంచి ఈ డిమాండ్ ఎక్కువగా ఇస్తోంది. దీంతో వీరిని ప్రసన్నం చేసుకునేందుకు.. నానా తిప్పలు పడుతున్నారు.

ఇక ఉమ్మడి గోదావరి జిల్లాల్లోనూ చిల్లర దేవుళ్లకు కొదవలేదన్నట్టుగా ఉంది పరిస్థితి. ఇక్కడ ఓటుకు రూ.2000 నుంచి గరిష్ఠంగా రూ.4000 వరకు పలుకుతోంది. ఒకే ఇంట్లో ఇద్దరుముగ్గురు ఓటర్లు ఉంటే.. రూ.10000 వేలు డిమాండ్ చేస్తున్న పరిస్తితి కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేస్తున్నా..

దేనిదారి దాందే అన్నట్టుగా చదువుకున్న వారు కూడా ఓటుకు నోటు కావాలని పట్టుబడు తుండ్గడంతో ఇతర పార్టీల సంగతి ఎలా ఉన్నా.. టీడీపీ నాయకులు మాత్రం తర్జన భర్జనలో ఉన్నారు. ఇక, కమ్యూని స్టులు సమస్యలను ప్రస్తావి స్తున్నారు.నిరుద్యోగ సమస్యపై పోరా డతామని.. వారు హామీ ఇస్తున్నారు. ఇక, టీడీపీ నాయకులు నిరుద్యోగ భృతి విషయాన్ని ప్రచారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎలా చూసుకున్నా.. చిల్లర దేవుళ్ల హవా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ ప్రభావం చూపుతుందన్న వస్తున్నాయి.

# రాజలింగం హత్య వెనుక ఆ నలుగురు



**హైదరాబాద్ :**సామాజిక కార్యకర్త రాజలింగ మూర్తి హత్య కేసు సంచలనంగా మారుతో ంది. ఈ అంశం పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. రాజలిం గముర్తి హత్యపై సీబీ సీఐడీతో విచారి స్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ ఈ హత్య ఘటన పైన సీరియస్ గా ఉన్నారని మంత్రి చెప్పుకొచ్చారు. 24 గంటల్లోనే దోషులను పట్టుకుంటామని చెప్పారు. ఈ హత్య వెనుక నలుగురు ముఖ్యులు ఉన్నారంటూ కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు సెన్సేషనల్ గా మారుతున్నాయి.రామలింగమూర్తి హత్య పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీబీసీఐడీ విచారణకు నిర్ణ యించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసు పైన పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగముర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించార ని ఆరోపించారు. ఈ ఘటనవెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని సంచలన ఆరోపణలు చేసా రు. అసలు.. వీళ్లు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు.హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీ యాలను మానుకోవాలని సూచించారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తీవ్ర వ్యాఖ్యలు చేసారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు.ఉద్యమం సమయంలో నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి ప్రెస్ మీట్ గాంధీ భవన్ అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారని చెప్పుకొచ్చారు. రాజలింగముర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

# జస్ట్ 21 లక్షలకే టెస్లా కారు.. ప్రత్యర్థులకు మస్క్ సవాల్?



**అమెరికా:**ప్రధాని మోడీ అమెరికా వెళ్లారు. అక్కడ ఎలన్ మస్క్ తో ప్రత్యేకంగా భేటి అయ్యారు. అప్పుడే టెస్లా కు ఇండియాకు ద్వారాలు తెరిచారు. ఇప్పటివరకూ ఇండియాలో కార్ మార్కెట్ ను శాసిస్తున్న మారుతి సుజుకీ, టాటా, హుండాయ్, మహే ంద్రా లాంటి సంస్థలకు ఇప్పుడు టెస్లా నుంచి కొత్త సవాళ్లు ఎదురుకావడం గ్యారెంటీ అని మార్కెట్ వర్గాలు విశ్లేషించాయి. అన్నట్టే ఎలన్ మస్క్ తన వ్యాపార స్ట్రాటజీని ఇండియాలో వ్యూహాత్మకంగా అమలు చేయడానికి రెడీ అయ్యారు. అత్యంత అధునాతన తన ఎలక్ట్రిక్ కార్లను ప్రజలకు అందుబాటు ధరలో ఇండియాలో లాంచ్ చేయడానికి రంగం సిద్ధంచేస్తున్నట్టు సమాచారం. తద్వారా ఇండియన్ మార్కెట్ ను షేక్ చేయడానికి భారీ ప్రణాళికలు వేస్తున్నట్టు తెలుస్తోంది.అమెరికా దిగ్గజ ఆటో మొబైల్ సంస్థ టెస్లా 2025 ఏప్రిల్ నాటికి భారత మార్కెట్‌లో తన రిటైల్ కార్యకలాపాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో టెస్లా తన చరిత్రలోనే అత్యంత తక్కువ ధర కలిగిన ఎలక్ట్రిక్ వెహికల్ భారత్‌లో విడుదల చేయనున్నట్లు సమాచారం. దీని ధర 25,000 డాలర్ల లోపుగా (సుమారు రూ. 21 లక్షలు) ఉండే అవకాశం ఉంది.–భారత మార్కెట్‌లో టెస్లా వ్యూహంభారత్‌లో తక్కువ పెట్టుబడితో వేగంగా ప్రవేశించేందుకు టెస్లా మొదట్లో స్థానిక ఉత్పత్తి కాకుండా, తన జర్మనీ (బెర్లిన్) ఫ్యాక్టరీ నుండి వాహ నాలను దిగుమతి చేసుకునే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఇది భారత మార్కెట్‌లో డిమాండ్‌ను అంచనా వేయడానికి, అలాగే ప్రారంభ పెట్టుబడి భారం తగ్గించుకోవడానికి సహాయ పడు తుంది.– భారత మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ ప్రస్తుతం భారతదేశ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు వినియోగదారులలో పర్యావరణ అనుకూలమైన వాహనాలపై ఆసక్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో టెస్లా ప్రవేశం దేశీయ ఆటోమొబైల్ సంస్థలకు తీవ్రమైన పోటీని తీసుకురావచ్చు. ఇప్పటికే మహీంద్రా, టాటా మోటార్స్ వంటి దిగ్గజ సంస్థలు తమ శ్రేణిని విస్తరిస్తున్నాయి.– భవిష్యత్‌లో భారతదేశంలో టెస్లా ఉత్పత్తి కేంద్రం? భారత దేశంలో డిమాండ్ పెరిగితే, టెస్లా భవిష్యత్తులో దేశీయంగా మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశముంది. ఇది ఖర్చులను తగ్గించి, భారత వినియోగదారులకు మరింత ప్రయోజ నకరమైన ధరలో వాహనాలను అందించే వీలు కల్పిస్తుంది. ప్రపంచంలోని అత్యంత అధునాతన టెక్నాలజీ కలిగిన బ్రాండ్‌గా గుర్తింపు పొందిన టెస్లా, భారత మార్కెట్‌లో ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది. అందుబాటు ధరలో టెస్లా కార్లు భారత వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తిని మరింత పెంచేలా చేయవచ్చు.

# తెలంగాణలో ముందుంది.. ఎండల పండగ

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎండ తీవ్రత రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. ఉక్కపోతకు గురి చేస్తోంది. ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు పగటి ఉష్ణోగ్రత చుక్కలు చూపిస్తోంది. నడివేసవి నాటి వాతావరణాన్ని తలపిస్తోంది. ఫిబ్రవరి తొలి అర్ధభాగంలోనే రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 35 నుంచి 37 డిగ్రీలుగా నమోదవుతోండటమే దీనికి నిదర్శనం.వచ్చే వారం రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో అప్పుడే 36 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రత నమోదవుతోంది.ఈ వేసవి సీజన్‌లో ఎండ తీవ్రత అసాధారణంగా ఉంటుందని, అకాల వేడిని ఎదుర్కొనాల్సి రావొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కే నాగరత్న తెలిపారు. ఫిబ్రవరిలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వచ్చే వారం రోజుల్లో వేడి తీవ్రత మరింత పెరుగుతుందని అన్నారు. తూర్పు గాలులు నిరంతర వేడెక్కుతుండటమే దీనికి కారణమని అన్నారు.తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ డేటా ప్రకారం– కరీంనగర్, కొమురం భీమ్, పెద్దపల్లిల్లో అత్యధికంగా 38.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వనపర్తి, నాగర్‌కర్నూల్‌లల్లో 38.2, నిజామాబాద్, మంచిర్యాల, రంగారెడ్డి జిల్లాల్లో 38 డిగ్రీల సెల్సియస్ మేర గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది.హైదరాబాద్‌లోని బడా బజార్– 36.2 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. గత సంవత్సరం ఇదే తేదీన నగరంలో రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 37.1 డిగ్రీల సెల్సియస్. యాకుత్‌పురా ఎస్ఆర్టీ కాలనీలో ఇది నమోదైంది. గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే ఈ దఫా అనేక జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవడం మరింత ఆందోళనకరం.కరీంనగర్ వెదురుగట్టులో 38.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. గత సంవత్సరం జమ్మికుంట ఏఆర్ఎస్‌లో 36.5 డిగ్రీలుగా రికార్డయింది. నల్గొండ జిల్లా మడుగులపల్లిలో గత ఏడాది ఫిబ్రవరిలో 37.9 డిగ్రీల ఎండ తీవ్రత నమోదు కాగా.. ఇప్పుడా సంఖ్య రెండు డిగ్రీల మేర పెరిగింది. 38.2 డిగ్రీలుగా నమోదైంది.




# సజ్జల ఎస్టేట్ లెక్కలు తేల్చే సర్వే.. అసలేంటి ఇష్యూ?

**చిత్తూరు :**గత ప్రభుత్వంలో కీలక భూమిక పోషించిన సజ్జల రామక్రిష్ణారెడ్డికి సంబంధించిన భూములపై ఈ రోజు (గురువారం) నుంచి సర్వే షురూ కానుంది. వైఎస్సార్ జిల్లాలోని భూములపై ఉన్న వివాదాల లెక్క తేల్చేందుకు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించనున్నారు. సజ్జల రామక్రిష్ణారెడ్డి.. ఆయన కుటుంబ సభ్యులు ప్రభుత్వ స్థలాల్ని ఆక్రమించుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. దీన్ని సజ్జల వర్గీయులు ఖండిస్తున్నారు. అసలీ వివాదం ఏమిటి? ఇప్పుడేం జరగనుంది? అన్న వివరాల్లోకి వెళితే..వైఎస్సార్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలో చిత్తూరు -కర్నూలు జాతీయ రహదారి పక్కన సజ్జల కుటుంబానికి దాదాపు 146 ఎకరాల వరకు భూమి ఉంది. ఇందులో సజ్జల సందీప్ రెడ్డికి 71.49 ఎకరాలు.. సజ్జల జనార్దన్ రెడ్డికి 16. 85 ఎకరాలు.. సత్యసందీప్ రెడ్డికి 21.46 ఎకరాలతో పాటు సజ్జల విజయకుమారితో పాటు ఇతరులకు కలిపి మొత్తం



146.75 ఎకరాల భూమి ఉన్నట్లుగా చెబుతారు.ఇందులో 55 ఎకరాలు ప్రభుత్వ .. అటవీ భూమిని అక్రమించుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి చేపట్టిన రెవెన్యూ సర్వేలో చెబుతున్నా.. ఇక్కడో ఆసక్తికర అంశం ఉంది. అటవీ భూములు ఉన్నట్లుగా రెవెన్యూ శాఖ చెబుతుంటే.. అలాంటిదేమీ లేదని అటవీ శాఖ చెప్పటం గమనార్హం. అయితే.. రెవెన్యూ అధికారులు మాత్రం తమ వద్ద ఉన్న రికార్డుల్లో అటవీ భూములు ఉన్నట్లుగా వాదిస్తున్నారు. ఈ రచ్చ నేపథ్యంలో తమ భూములపై సర్వే చేయాలంటూ సజ్జల కుటుంబీకులు హైకోర్టును ఆశ్రయించారు.ఇదే సమయంలో ఈ ఇష్యూకు సంబంధించి ఏపీ ప్రభుత్వం తన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. అందులో సజ్జల కుటుంబీకుల చేతిలో అక్రమిత ప్రభుత్వ.. అటవీ భూములు ఉన్నట్లుగా వివరి ంచింది. దీంతో.. మరోసారి సమగ్ర సర్వే చేపట్టటం ద్వారా భూముల లెక్క తేల్చేందుకు అవకాశం ఇవ్వాలని రెవె న్యూ వర్గాలు హైకోర్టును కోరాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు సర్వేకు ఆదేశించింది. అయితే.. సర్వే సందర్భంగా పంట పొలాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చేపట్టాలని ఆదేశి ంచింది. అం దుకు ప్రభుత్వం అంగీకరించింది. ముగ్గురు అధికారులతో కలి సి సర్వే చేపట్టనున్నారు.

# తిరుమలలో మంట కలుస్తున్న ఆగమ శాస్త్ర నిబంధనలు అరిష్టం



**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. బుధవారం నాడు 72,745 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 24,156 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.48 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 14 నుంచి 16 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– తిరుమలలో మరోసారి విమానం చక్కర్లు కొట్టింది. రెండు రోజుల వ్యవధిలో ఇది రెండోసారి. సాక్షాత్ శ్రీ మహావిష్ణువే కొలువుదీరిన సప్తగిరులు, శ్రీవారి ఆలయం గగనతలంపై విమానాల రాకపోకలు ఆగమ శాస్త్ర నియమ నిబంధనలను పూర్తి విరుద్ధం. అందుకే– దీన్ని గౌరవిస్తూ ఈ ప్రాంతం మొత్తాన్ని కూడా నో ఫ్లైజోన్‌గా ప్రకటించారు.దీన్ని ఉల్లంఘిస్తూ తాజాగా మరో విమానం చక్కర్లు కొట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భక్తులను తీవ్ర ఆందోళన, ఆవేదనకు గురి చేసింది. అతి తక్కువ ఎత్తులో వెళ్లిపోవడం భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మధ్యకాలంలో తరచుగా విమానాలు ఆలయం గోపురం మీదుగా తిరుగాడుతున్న విషయం తెలిసిందే.ఏపీకే చెందిన తెలుగుదేశం పార్టీ లోక్‌సభ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నప్పటికీ– కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, ఇలవేల్పు శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం మీదుగా విమానాల రాకపోకలకు తెరపడట్లేదు.తిరుమల గగనతాన్ని నో ఫ్లైజోన్‌గా ప్రకటించాలంటూ తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పలుమార్లు కింజరాపు రామ్మోహన్ నాయుడికి చెందన పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి చర్య తీసుకోవట్లేదనడానికి తాజాగా ఉదాహరణే ఈ ఘటన.

తిరుమలలో పదే పదే ఆగమ శాస్త్రాలు, ఆలయ సంప్రదాయాల ఉల్లంఘన జరుగుతోండటం అరిష్టానికి దారి తీస్తుందంటూ శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలుగువాడే అయినప్పటికీ– ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారో తెలియట్లేదంటూ వాపోతున్నారు. ఆలయ పవిత్రతను కాపాడాల్సిన అవసరం కేంద్రంపై ఉందని చెబుతున్నారు.

# ఫారిన్ జాబ్ వదిలేసి ఆవుల డైరీ.. కోట్లల్లో టర్నోవర్

**ఢిల్లీ :**ఆవుల డెయిరీ ఫామ్.. అన్నంతనే ఎవరో పెద్దగా చదువు సంధ్యలు లేని వారు.. సంప్రదాయంగా వస్తున్న వ్యాపారం చేసేటోళ్లు మాత్రమే చేస్తారనుకుంటారు. అలా అనుకుంటే తప్పులో కాలేసినట్లే. విదేశాల్లో ఐటీ ఉద్యోగం చేస్తూ.. మంచి శాలరీని వదిలేసి ఆవుల డెయిరీని ఏర్పాటు చేసుకున్న ఆసీమ్ రావత్ గురించి తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే. ఢిల్లీ సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ డెయిరీ ఇప్పుడు మంచిగా నడవటమే కాదు.. కోట్లల్లో టర్నోవర్ సాధిస్తూ అందరిని ఆకర్షిస్తోంది.పాడి పరిశ్రమపై ఉన్న ఆసక్తితో దేశీ ఆవుల డెయిరీ ఫామ్ ను ప్రారంభించినట్లు చెబుతున్న అసీమ్ రావత్ ఉదంతం ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటుందని చెప్పాలి. ప్రస్తుతం ఇతగాడి వద్ద వెయ్యికి పైగా ఆవులతో ఏటా రూ.8కోట్ల టర్నోవర్ చేస్తున్న ఇతను ఇప్పుడు 110 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అంతేకాదు.. సేంద్రీయ సాగుతో 131 రకాల సహజ ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తున్నాడు. అతడు చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం గోపాలరత్న అవార్డుతో సత్కరించింది



కూడా.ఇంతకూ ఇతడి నేపథ్యం చూస్తే.. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన అసీమ్ ఇంజనీరింగ్ చదివాక.. యూఎస్.. యూరోప్ లలో పద్నాలుగేళ్లు ఐటీ ఇంజనీరుగా పని చేశాడు. ఉద్యోగాన్ని వదిలేసిన అతను రెండు ఆవులతో వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికి వెనక్కి తగ్గలేదు. నాణ్యత విషయంలో రాజీ పడని వైనం ఇప్పుడు అతన్ని మిగిలిన వారికి భిన్నంగా మార్చటంతోపాటు.. పేరును.. వ్యాపారాన్ని పెంచింది.ప్రస్తుతం ఇతడి ఫామ్ లో పాలను లీటరు రూ.180 అమ్ముతున్నా కొనేందుకు ప్రజలు వెనుకాడటం లేదు. తన శ్రమకు తగిన గుర్తింపు విషయానికి సంబంధించి ఆసక్తికర విషయాన్ని చెబుతాడు అసీమ్. మథురలో జరిగిన ఒక కార్యక్రమానికి తనతో పాటు సాహివాల్ జాతికి చెందిన ఆవును తీసుకెళితే.. అక్కడకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ లు.. తమతో ఫోటో దిగటం తనకెంతో గర్వంగా ఉంటుందని చెబుతాడు. నచ్చిన పని చేయటం..అందులో విజయం సాధించటం ఒక ఎత్తు అయితే.. పేరు ప్రఖ్యాతుల్ని సొంతం చేసుకోవటం మామూలు విషయం కాదు కదా?

# రంగరాజన్ పై దాడి పోలీస్ కస్టడీలో
## నిందితుడు చెప్పిన కీలక విషయాలు

**మొయినాబాద్ :**సమాజంలో మనకు ఎదురైనా ఘటనలే మనల్ని అత్యంత క్రూరులుగా మారుస్తాయి. అమెరికాలో ఇలానే కొందరు తమకు జరిగిన బాధకు బదులుగా గన్ పట్టుకొని విచ్చలవిడిగా కాలు స్తూ జనాలను చంపి కక్ష తీర్చుకుం టున్నారు. సైకోలుగా మారి పోతున్నారు. సమాజంలో అన్యా యానికి గురైన వారు ఒకప్పుడు నక్సలైట్లుగా మారితే.. నేడు సమాజంలోని ఉన్నత వ్యక్తులపై పడుతున్నారు. అమెరికాలో ఉన్న ఈ సంస్కృతి ఇప్పుడు ఇండి యాకు పాకిందనడానికి చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడే ప్రధాన ఉదాహరణ.. రంగ రాజన్ పై దాడి చేసిన నిందితుడు 'రామరాజ్యం ఫౌండర్' వీరరాఘవరెడ్డి పోలీస్ కస్టడీలో వెల్లడించిన విషయాలు ఇప్పుడు సంచలనమయ్యాయి. అతడి మైండ్ సెట్ అలా ఎలా మారిందో మనకు కళ్లకు కడుతున్నాయి.చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి కారణం వారిద్దరి మధ్య జరిగిన వాగ్వాదమేనని రామరాజ్యం ఫౌండర్ వీరరాఘవ రెడ్డి వెల్లడించాడు. దాడి చేసినందుకు చింతిస్తున్నానని, ఇకపై రామరాజ్యం సంస్థను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్తానని అతను తెలిపాడు. ఈ ఘటనకు సంబంధించి రెండో రోజు బుధవారం మొయినాబాద్ పోలీసులు అతన్ని విచారించారు.



ఇందులో కీలక విషయాలు వెల్లడించాడు.సీఐ పవన్ కుమార్ రెడ్డి విచారణలో భాగంగా.. "రామరాజ్యం సంస్థను ఎందుకు స్థాపించారు? రంగరాజన్‌పై దాడి ఎందుకు చేశారు?" అని ప్రశ్నించగా, వీరరాఘవ రెడ్డి తన వెర్షన్‌ను వెల్లడించాడు. వీరరాఘవ రెడ్డి వెల్లడిస్తూ.. "విద్యా వ్యవస్థలో తన బిడ్డ అనుభవించిన అన్యాయమే రామరాజ్యం స్థాపనకు కారణమని అతను చెప్పాడు. 201415 విద్యా సంవత్సరంలో తన కుమారుడు రెండో తరగతిలో ఉన్నప్పుడు, పాఠశాల యాజ మాన్యం పై తరగతికి ప్రమోట్ చేయకుండా డీటైన్ చేసిందని వివరించాడు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా, యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపాడు. హైకోర్టును ఆశ్రయించినా న్యాయం జరగలేదని, చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లినా ఫలితం లేకపోయిందని వెల్లడించాడు. ఈ పరిణామాల వల్ల వ్యవస్థలపై తనకు పూర్తిగా నమ్మకం పోయిందని, అందుకే సొంతంగా రామరాజ్యం సంస్థను ఏర్పాటు చేసినట్లు" చెప్పాడు.– రంగరాజన్ మద్దతివ్వకపోవడమే వివాదానికి కారణంతన సిద్ధాంతాలకు మద్దతు ఇవ్వాలని రంగరాజన్‌ను కోరగా, ఆయన అంగీకరించలేదని వీరరాఘవ రెడ్డి తెలిపాడు. ఈ కారణంగా వారిద్దరి మధ్య వాగ్వాదం ప్రారంభమైందని, తన వెంట ఉన్న అనుచరుల ముందు తనను చిన్నచూపు చూడకూడదనే భావనతో రంగరాజన్‌పై దాడికి దిగినట్లు పేర్కొన్నాడు.– పదో తరగతి వరకే చదువు, వివిధ అంశాల్లో వీరరాఘవ రెడ్డికి పట్టు తాను పదో తరగతి వరకే చదివినా, మత గ్రంథాలు, చట్టాలు, హిందూ ధర్మంపై అవగాహన పెంచుకున్నానని వీరరాఘవ రెడ్డి చెప్పాడు. హిందూ ధర్మాన్ని కాపాడేందుకు వివిధ ఆలయాలను సందర్శించి, రామరాజ్యానికి మద్దతు కోరినట్లు వెల్లడించాడు. ఇలా సమాజంలో తనకు జరిగిన అన్యాయంపై తిరుగు బా టుతోనే వీరరాఘవరెడ్డి ఇలా రెబల్ గా మారారని అర్థ మవుతోంది. తనకు మద్దతు ఇవ్వని పోలీసులు చెబుతున్నారు.

# ఫైబర్ నెట్ లో ముగ్గురు అధికారులపై వేటు..
## జీవీ రెడ్డి సంచలన నిర్ణయం



**విశాఖపట్నం:**ఏపీ ఫైబర్ నెట్ పనితీరుపై చైర్మన్ జీవీ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నా, అధికారులు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఫైబర్ నెట్ లో సంస్కరణలు అమలుచేస్తున్నామని, ఈ విషయంలో అడ్డుగా నిలుస్తున్న ముగ్గురు ఉన్నతాధికారులను సంస్థ నుంచి తొలగిస్తున్నట్లు సంచలన నిర్ణయం వెలువ రించారు. జీవీ రెడ్డి చైర్మన్ అయ్యాక ఏపీ ఫైబర్ నెట్ కార్య కలాపాలపై ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. అవసరం లేకుండా వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించడంతోపాటు కార్యా లయాలకు రాకుండానే జీతాలు చెల్లిస్తున్నట్లు గుర్తించారు. దీంతో కొద్ది నెలల క్రితం ఒకేసారి 400 మంది ఉద్యోగులపై వేటు వేశారు.అయితే తాను ఉద్యోగులను తొలగించాలని ఆదే శించినా ఎండీ దినేశ్ కుమార్ సంతకం చేయడం లేదని, ఉద్యోగులకు అక్రమంగా మూడు నెలలు జీతాలు చెల్లించారని జీవీ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించిన జీతాలను ఎండీ నుంచి రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఆగస్టులో దినేశ్ కుమార్ ఎండీగా బాధ్యతలు తీసుకున్నా, ఇంతవరకు ఒక్క సమావేశం నిర్వహించలేదని, సంస్థ శ్రేయస్సు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మండిపడ్డారు.ఇక సంస్థకు గుదిబండగా మారిన ఫైబర్ నెట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పప్పూ భరద్వాజ, బిజినెస్ అండ్ ఆపరేషన్స్ హెడ్ గంధంశెట్టి సురేశ్, ప్రొక్యూర్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్‌లను తొలగిస్తున్నట్లు వెల్లడించారు. 400 మంది ఉద్యోగులను తొలగించాలని ఆదేశించినా, ఎండీ, ఈడీ చర్యలు తీసుకోలేదని జీవీ రెడ్డి తెలిపారు. మరోవైపు జీఎస్టీ అధికారులు సంస్థపై రూ. 377 కోట్ల జరిమానా విధించారని, ఈ విషయాన్ని అధికారులు ఎవరూ తన దృష్టికి తీసుకురాలేదని చైర్మన్ జీవీ రెడ్డి ఆరోపిం చారు. 8 నెలలుగా సంస్థలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రూపాయి కూడా ఆదాయం తీసు కురాలేక పోయామని నిస్సహాయత వ్యక్తం చేశారు. కొత్త కనెక న్లు ఏవీ ఇవ్వలేకపోయామని తెలిపారు. తమ నిర్ణయాలకు అను మతులు ఆలస్యమవుతున్నాయని అధికారులు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండీ దినేశ్ కుమార్ గత ప్రభు త్వంలో ఉన్నట్లే పని చేస్తున్నారని, ఆదాయం పెంచే చర్యలు తీసుకోవడం లేదని జీవీ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# పోలీసుల సమక్షంలో వారానికి 3 రోజుల
## చొప్పున భర్తను పంచేసుకున్నారు!

**బిహార్ :**సినిమాల్లో చూసే కొన్ని సీన్లు..నిజ జీవితంలో ఎదురవు తుంటాయి. తాజాగా చెప్పే ఉదంతం కూడా ఆ కోవకు చెందిందే. ఇద్దరు పెళ్లాల ముద్దుల మొగుడి పంచాయితీ పోలీసుల చెంతకు చేరటం.. రోటీన్ కు కాస్త భిన్నంగా ఉన్న ఈ ఇష్యూను సామరస్యపూర్వకంగా సెటిల్ చేయటమే కాదు.. పోలీసులు సూచనకు ఇద్దరు భార్యలు.. సదరు భర్త ఓకే అనటమే దీని వ్యవహారం ప్రత్యేకతగా చెప్పాలి. సోషల్ మీడియా పుణ్యమా అని ఈ వ్యవహారం వెలుగు చూసింది. అసలేం జరిగిందంటే..బిహార్ లోని పూర్ణియాకు చెందిన ఒక వ్యక్తి ఏడేళ్ల క్రితం మొదటి భార్యకు చెప్పకుండా రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ పెళ్లి గురించి తెలిసినంతనే మొదటి భార్య షాక్ కు గురైంది. పోలీసులకు కంప్లైంట్ చేసింది. విడాకులు తీసుకోకుండా రెండో పెళ్లి ఎలా చేసుకుంటాడు? అంటూ తన భర్త మీద ఫైర్ అయిన ఆమె.. తనను.. తన పిల్లల్ని సరిగా



చూసుకోవటం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో.. ఈ వ్యవహారాన్ని స్థానిక ఎస్పీ కార్తికేయ శర్మ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కు అప్పజెప్పారు.కౌన్సెలింగ్ లో భాగంగా తాను చేసిన తప్పును భర్త అంగీకరించాడు. మొదటి భార్యతో కలిసి ఉండేందుకు సిద్ధమవుతున్న వేళ.. రెండో భార్య తన సంగతేంటి? అంటూ ప్రశ్నిస్తూ పంచాయితీకి దిగింది. దీంతో.. ఈ ఇద్దరు భార్యల గొడవ తారాస్థాయికి చేరింది. ఎవరిని వదిలి పెట్టినా... మిగిలిన వారికి ఇబ్బంది అవుతుందన్న విషయాన్ని గుర్తించిన ఫ్యామిలీ కౌన్సెల్ ఒక ఒప్పందాన్ని ఇరువురు మధ్య జరిగేలా చేశారు. వారంతో చెరో మూడు రోజులు భర్తను పంచుకోవాలని.. మిగిలిన ఒక్క రోజు భర్తకు ఎక్కడ నచ్చితే అక్కడ ఉండే ఆలోచనను చెప్పారు. దీనికి ఇరువురు భార్యలు ఒప్పుకోవటంతో ఈ ఇష్యూ ఒక కొలిక్కి వచ్చింది. అదే సమయంలో మొదటి భార్య పిల్లలకు అవసరమైన చదువు.. ఆహారంతో పాటు ప్రతి నెలా రూ.4వేలు ఇవ్వాలని ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ చెప్పగా.. అందుకు సదరు భర్త ఓకే చెప్పటంతో ఈ కథ సుఖాంతమైంది. ఈ ఉదంతం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 'కేశవ్ కుంజ్'.. గుర్తు పెట్టుకోండి ఈ పేరును
## : పవర్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్



**ఢిల్లీ:**అదేం సిత్రమో కానీ.. మెయిన్ స్ట్రీమ్ మీడియా కొన్ని ఆసక్తికర అంశాల్ని అస్సలు పట్టించుకోదు. ఆ మాటకు వస్తే.. దానికి కించిత్ ప్రాధాన్యత ఇవ్వదు. భవిష్యత్ దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలకు కేరాఫ్ అడ్రస్ గా మారే ఒక భారీ భవనం ప్రారంభమైన వేళలోనూ.. దాని గురించి పెద్దగా సమాచారం ఇవ్వకపోవటం దేనికి నిదర్శనం? అన్నది ప్రశ్న. ఇంత బిల్డప్ ఇస్తున్నారు? ఇంతకూ ఆ భవనం ఏమిటి? దానికి అంత సీన్ ఉందా? అన్న సందేహం రావొచ్చు. చదువుతూ ఉంటే తెలుస్తుంది దాని రేంజ్ ఏమటన్నది.ఛత్రపతి శివాజీ మహారాజ్ పుట్టిన రోజు సందర్భంగా ఢిల్లీలో బుధవారం కేశవ్ కుంజ్ అనే భారీ భవనం ఒకటి ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రులు అమిత్ షా.. రాజ్ నాథ్ సింగ్.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఏమిటీ కేశవ్ కుంజ్? అంటే.. ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కార్యాలయం తాజాగా ప్రారంభమైంది. గతంలో రెండు అంతస్తుల్లో ఉండే భవనాన్ని కూల్చేసి.. దాని స్థానంలో భారీ భవన సముదాయాన్ని నిర్మించారు. 3.75 ఎకరాల విస్తీర్ణంలో మూడు టవర్లను.. ఒక్కో టవర్ లో 12 అంతస్తులతో కలిపి మొత్తం.. 5 లక్షల చదరపు అడుగుల్లో ఈ భారీ నిర్మాణం ఉంది.

కేశవ్ కుంజ్ లో దాదాపు 300 గదులు.. పలు కార్యాలయాలు ఉంటాయి. ఈ మూడు టవర్లకు సాధన.. ప్రేరణ.. అర్చన అన్న పేర్లు పెట్టారు. మొదటి టవర్ సాధన కాగా.. రెండోది ప్రేరణ. మూడోది అర్చన టవర్. ఈ భారీ ప్రాజెక్టును రూ.150 కోట్ల ఖర్చుతో నిర్మించారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలతో దీన్ని నిర్మించినట్లుగా చెబుతారు. దాదాపు 75 వేల మంది విరాళాలు ఇచ్చినట్లుగా ఆర్ఎస్ఎస్ వెల్లడించింది. ఈ ప్రాజెక్టును 2016 నవంబరులో పునాది రాయి వేయగా.. అనుకున్నంత వేగంగా దీన్ని పూర్తి చేయలేకపోయారు. తాజాగా దీన్ని పూర్తి చేయటమే కాదు.. ఈ భవనం పని చేయటం మొదలు పెట్టిందని చెప్పాలి.కేశవ్ కుంజ్ మొత్తంలో 13 లిఫ్టులు ఉన్నాయి. మొదటి రెండు టవర్లలో ఐదు.. మూడో టవర్ లో మూడు లిఫ్టులతో పాటు.. ప్రతి టవర్ లోనూ సర్వీసు లిఫ్టును కూడా ఏర్పాటు చేశారు. గుజరాత్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్టు.. సంఘ్ కు చెందిన అనూప్ దేవ్ రూపొందించారు. రెండు.. మూడు టవర్ల మధ్యలో విశాలమైన ప్రదేశం ఉంది. అక్కడే ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాన్ని సంఘ్ స్థాన్ అని పిలుస్తారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈ భారీ భవన సము దాయంలో విశ్వ హిందూపరిషత్ అధినేత దివంగత అశోక్ సింఘాల్ పేరు మీద ఒక పెద్ద ఆడిటోరియంను ఏర్పాటు చేశారు. లైబ్రరీతో పాటు.. హెల్త్ క్లినిక్ మొదలు డయాగ్నస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. అంతేకాదు.. సంఘ్ కు చెందిన అనుబంధ వారపత్రికలు.. పాంచజన్య.. ధర్గనైజర్.. సురుచి పబ్లికేషన్స్ కార్యాలయాల్ని ఇందులో ఏర్పాటు చేశారు.

# వంశీకి ఎదురుదెబ్బ.. ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



**గన్నవరం :**గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ ను దూషించిన కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయ స్థానం శుక్రవారం తీర్పు వెలువరించింది. వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది.దళిత యువకుడు సత్యవర్ధన్ ను ఇదే కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ కిడ్నాప్ చేశారని వంశీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. సత్యవర్ధన్ కేసు ఉపసంహరించుకోవడంతో కేసును క్వాష్ చేయాలని హైకోర్టును ఆశ్రయించాలని భావించినట్లు చెబుతున్నారు. అయితే సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు ఎదురు తిరగడంతో కిడ్నాప్ కేసులో అరెస్టు కావాల్సివచ్చింది. ఇప్పుడు ఈ కేసులో ఆయనకు బెయిల్ వచ్చినా, ఎస్సీ, ఎస్టీ కేసులో పోలీసులు మళ్లీ ఆయనను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు.గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు మాట్లాడటంతో పాటు దాడులు, దౌర్జన్యాలతో వంశీ పేట్రేగిపోవడాన్ని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు సీరియస్ గా భావిస్తున్నారు. ఈ కారణంతోనే అధికారంలోకి వచ్చిన నుంచి వంశీ చుట్టూ ఉచ్చు బిగించేలా పావులు కదిపారని అంటున్నారు. ముఖ్యంగా కార్యకర్తల నుంచి ఎక్కువ ఒత్తిడి ఉండటంతో వంశీని క్షమించాలని వచ్చిన వినతులను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని అంటున్నారు. దీంతో గత ప్రభుత్వంలో వంశీపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరుపుతోంది. అయితే అనూహ్యంగా కిడ్నాప్ కేసులో చిక్కుకుని ఆయన అరెస్టు కావాల్సివచ్చిందని అంటున్నారు.

# అతడిని తొలగించాల్సిందే..
## తిరుపతిలో టీటీడీ ఉద్యోగుల మెరుపు ధర్నా




**తిరుపతి:**టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ ను పాలకమండలి నుంచి తప్పించాలని డిమా ండ్ చేస్తూ ఉద్యోగులు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట మెరుపు ఆందోళనకు దిగారు. రెండు రోజుల క్రితం శ్రీవారి ఆలయంలో ఉద్యోగి బాలాజీ పట్ల బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ అనుచితంగా ప్రవర్తించి దూషించడంపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగులను చిన్నచూపు చూసేవారికి టీటీడీలో కొనసాగే అర్హత లేదని ఉద్యోగులు నినాదాలు చేశారు.కర్ణాటకకు చెందిన నరేష్ కుమార్ టీటీడీ పాలకమండలి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవారిని దర్శించుకోడానికి వచ్చిన ఆయన.. దర్శన అనంతరం మహాద్వారం గుండా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగి బాలాజీ నిబంధనలు గుర్తు చేస్తూ వేరే మార్గం మీదుగా వెళ్లాలని సూచించాడు. దీంతో ఆగ్రహించిన బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ మహాద్వారం వద్దే సహనం కోల్పోయి ఉద్యోగిపై బూతులు ప్రయోగించాడు. రాయడానికి వీలులేని భాషలో తిట్టాడని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అయితే రెండు రోజులుగా టీటీడీలో ఈ గొడవపైనే చర్చ జరుగుతోంది.ఇక శుక్రవారం ఆకస్మికంగా ఉద్యోగులు తిరుపతిలో ఆలయ పరిపాలన భవనం ఎదుట ఆందోళనకు దిగారు. ఉద్యోగిని బూతులు తిట్టిన బోర్డు సభ్యుడిని తొలగించాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు ఉద్యోగులు ఆందోళన చేయడంతో పారిపాలన భవనం వద్ద కలకలం రేగింది. అయితే ఉద్యోగులు ఆందోళనకు అనుమతించిన అధికారులు.. మీడియాతో మాట్లాడొద్దని ఆంక్షలు విధించారు. దాదాపు రెండు గంటలు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేసిన ఉద్యోగులు మీడియాతో మాత్రం మాట్లాడలేదు. అయితే టీటీడీ చరిత్రలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆ గ్రామంలో 5 దోమల్ని చంపి తెస్తే రూపాయిన్నర..



**పిలిఫీన్స్:**ఆ ఊళ్లో దోమలు విపరీతంగా పెరిగి డెంగీ కేసులు అంతకంతకూ ఎక్కువ అయ్యా యి. డెంగీ బారిన పడిన వారు అంతకంతకూ పెరిగి పోతున్నారు. దీనికి తోడు ఈ మధ్యనే ఇద్దరు విద్యార్థులు మరణించారు కూడా. దీం తో.. ఆ ఊరు పెద్దలు ఒక ఐడియా వేశారు. తమ ఊళ్లో వారంతా దోమల్ని చంపే ప్రోగ్రాం లో బిజీ అయ్యేలా ఒక వినూత్న కార్యక్రమానికి తెర తీశారు.ఐదు దోమల్ని సజీవంగా కానీ నిర్జీవంగా కానీ తీసుకొస్తే మన రూపాయిల్లో రూపా యిన్నర నజరానా ఇస్తామని ప్రకటించింది. ఇంకేముంది? జనాలు దోమల మీద దండయాత్రకు దిగారు. ఇంతకూ ఇదెక్కడ అంటారా? పిలిఫీన్స్ దేశంలో చోటు చేసుకుంది. ఆ దేశ రాజధాని మనీలాకు సమీపంలోని ఒక ఊరు వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దోమల్ని సంహరించే కార్యక్రమంలో మరో అంశాన్ని చేర్చారు.దోమలు మాత్రమే కాదు.. దోమల లార్వాల్ని తీసు కొచ్చినా కూడా నజరానా ఉంటుందని ప్రకటించింది. దీంతో.. ఇప్పుడు ఆ దేశంలోని వారు దోమల మీద యుద్ధం ప్రకటించి.. దొరికిన దోమను దొరికినట్లుగా చంపేస్తున్నట్లుగా చెబు తున్నారు. ఇంతటి నిర్ణయానికి కారణం ఈ ఏడాదిలో డెంగీ కేసులు ఎక్కువగా నమోదు కావ టమే. లక్ష వరకు జనాభా ఉన్న ఈ ఊళ్లో (అడిషన్ హిల్స్ ) డెంగీ కారణంగా ఇద్దరు విద్యార్థులు మరణించటంతో దోమల అంశాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఊరి పెద్ద కార్లిటో దోమల్ని చంపే ఎసి తీసుకొస్తే బహుమతి ఇస్తామని చెప్పటంతో.. అందరూ దోమల్ని చంపే పనిలో పడి.. డబ్బా లతో తీసుకొస్తున్నట్లుగా చెబుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు ఆసక్తికరంగా మారాయి.

# అమెరికాలో 2 చిన్న విమానాలు ఢీ..
## మృతులు ఎంతమంది?



**అమెరికా:**అగ్రరాజ్యం అమెరికాకు ఏమైంది? గతానికి భిన్నంగా ఇటీవల కాలంలో తరచూ విమాన ప్రమాదాలు అమెరికాలో చోటు చేసుకుం టున్నాయి. వరుస పెట్టి మరీ జరుగుతున్న ఈ ప్రమాదాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారా యి. తాజాగా అలాంటిదే మరో ప్రమాదం చోటు చేసుకుంది.ఆరిజోనా రాష్ట్రంలో మరానా రీజినల్ ఎయిర్ పోర్టులో రెండు చిన్న విమా నాలు గాల్లో ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించినట్లుగా చెబుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే వీలుందని చెబుతున్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం ఉదయం రన్ వే 12పై రెండు చిన్న విమానాలు ఢీకొన్నాయి.ఇందులో ఒకటి సెస్నా 172ఎస్ కాగా రెండోది లాంకైర్ 360ఎంఎక్2. ఈ రెండు విమానాలు ఫిక్సెడ్ -వింగ్, సింగిల్ ఇంజిన్ విమానాలుగా జాతీయ రవాణా భద్రతా బోర్డు వెల్లడించింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. అయితే.. ఈ ప్రమాదానికి కారణం ఏమిటి? మరణించిన వారు ఎందరు? లాంటి వివరాలు బయటకు రావాల్సి ఉంది.

# సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిది : రాజ్ కుమార్ రెడ్డి

**కొత్తపేటలో ఘనంగా తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి వేడుకలు**

**సిరిపురం యాదయ్యకు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి**



**ఎల్బీనగర్: ఫిబ్రవరి 20** :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన సిరిపురం యాదయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ అమరుడు సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలో ఉన్న సిరిపురం యాదయ్య విగ్రహానికి విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయానికి చెందిన విద్యార్థులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతోమంది అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాల సాధన కోసం యువత నడుం బిగించాలని కోరారు. అంతకుముందు కార్యక్రమ నిర్వాహకులు సిల్వేరు వెంకట్ గౌడ్, ఆరుట్ల వేణు తదితరులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయానికి చెందిన వందలాదిమంది విద్యార్థులతో పాటు, విక్టోరియా మెమోరియల్ అనాథ విద్యాలయం ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినిని ఆదుకున్న మంత్రి సత్య కుమార్

**మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ తులసినాథ్**



**కుప్పం బీ ఫిబ్రవరి,20** :రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కళాశాల విద్యార్థిని భవ్యశ్రీని ఆదుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత కుటు ంబ సభ్యులతో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ తులసి, బి జె యం జిల్లా కార్యదర్శి వెంకటాద్రి లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే.....చిత్తూరు జిల్లా,పలమనేరు నియోజకవర్గంలో మురారి పల్లి గ్రామానికి చెందిన భవ్య శ్రీ ఒక ప్రవేటు కలశాలలో చదువుతోంది.ఈ అమ్మాయి తండ్రి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి,వ్యావసాయం,కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దురదృష్ట వసత్తు ఫిబ్రవరి 6 సాయత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.భవ్య శ్రీ కాళ్ళు చేతులు విరగడం తో పాటు ఊపిరితిత్తులు, లివర్ దెబ్బతిన్నాయి. ప్రస్తుతం కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కళాశాలలో ఐసీయూ లో చికిత్స పొందుతూ ఉంది.అమ్మాయి పరిస్థితి విషమంగా ఉంది.విషయం తెలుసుకున్న చిత్తూరు స్వాబియంబిన భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ మరియు బీజేవైఎం రాష్ట్ర నాయకుడు యూఎస్ ఉమా మహేష్,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ గారి చొరవతో సహాయ మరియు సహకారం తో భవ్య శ్రీ కి ఆపరేషన్ విజయవంతం అయ్యింది.అందుకు గాను భవ్య శ్రీ తల్లి తండ్రులు మంత్రి వర్యులు కి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి, బీజేఎం జిల్లా కార్యదర్శి వెంకటాద్రి లకి వాళ్ల తల్లి తండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# భార్య చంద్రమ్మ,ను కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన భర్త

**మద్యం మత్తులో భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త**



**సంగారెడ్డి,కంగ్టి ఫిబ్రవరి 20 :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తుర్కవడగామ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి భర్త గుండప్ప భార్య చంద్రమ్మ (45) అతి కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన సంఘటన చోటు చేసుకుంది.ఈ విషయం గురువారం తెల్లవారుజామున ఇరుగుపొరుగువారికి తెలియ డంతో వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమా చారం అందించడంతో వెంటనే పోలీసులు ఘ టన స్థలానికి చేరుకుని గుండప్పను అదు పు లోకి తీసుకున్నారు. గతకొన్ని సంవత్సరాల నుంచి వీరిద్దరి మధ్య తరుచుగొడవలు జరిగే వ ని గ్రామస్తులు తెలుపుతున్నారు.కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్,తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కవడగామ గ్రామానికి చెందిన చంద్రమ్మ (45) కూలి పనిచేసి కాలం వెల్లదీస్తుంది.బుధవారం అర్ధరాత్రి భర్త గుండప్ప మద్యం సేవించి వచ్చి భార్య చంద్రమ్మతో గొడవ పెట్టుకున్నాడు. మాటమాట పెరగడంతో ఇంట్లో ఉన్న గొడ్డలితో భార్య చంద్రమ్మను అతికిరాతకంగా నరికి చంపాడు.చంద్రమ్మ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నారాయణఖేడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుండప్పపై కేసునమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కూతుళ్లు,ఇద్దరు కొడుకులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న సిర్పూర్ టీ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు



**కౌటాల :ఫిబ్రవరి 20,**డబ్బా నుండి కాగజ్ నగర్ వెళ్తున్న సమ యంలో ఈస్గాం శివ మల్లన్న గుడి దగ్గర బైక్ ఆక్సిడెంట్ అయ్యి ఉంటే అటునుంచి వస్తున్నా సిర్పూర్ టీ, నియోజ కవర్గ బిఆర్ఎస్ నాయకులు రాంటెంకి నవీన్,చింతల మానేపల్లి యూత్ అధ్యక్షులు బండ శేఖర్.వెంటనే కాగజ్ నగర్ కు చెందిన ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రికి లో జరిగింది.

# ఖైదీలకూ కుంభమేళా పుణ్యస్నానాలు



**ఉత్తరప్రదేశ్ ఫిబ్రవరి 20,** యూపీ ప్రభుత్వం 75 జైళ్లలో ఉన్న 90,000 మంది ఖైదీలకు పుణ్యస్నానం చేసే అవకాశాన్ని కల్పిస్తోంది.ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం నుంచి పవిత్ర జలాలను ట్యాంకర్ల ద్వారా రాష్ట్రంలోని జైళ్లకు తరలించి, అక్కడి నీటి ట్యాంకుల్లో కలపనున్నారు.

# ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం

**ఏబీవీపీ విద్యార్థి రాజకీయాల నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం దాకా**



**ఢిల్లీ : ఫిబ్రవరి 20,** :రేఖా గుప్తా మరో పేరు రేఖా రాణిఆమె ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ఈ రోజు మధ్యాహ్నం ప్రమాణం చేయబోతోంది ఆమె పేరును బీజేపీ హైకమాండ్ ఖరారు చేసింది.సీఎం పోస్టుకు వ్యూహంలో కొన్ని విశేషాలు ఉన్నాయి.యాభై ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెల్యే షాలి మార్ బాగ్ నుంచి ఎన్నికైంది మొన్నటి ఎన్ని కల్లో..! అంతకుముందు రాజకీయ అను భవం లేదా అంటేఉందిఆమె పొలిటికల్ కెరీర్ విద్యార్థి రాజకీయాల నుంచి ప్రారం భమైంది.ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ జనరల్ సెక్రెటరీగా, అధ్యక్షురాలిగా కూడా చేసింది ఏబీవీపీ ఫుల్ టైమ్ కార్యకర్త. న్యాయవిద్య చదువుకుంది తరువాత ఢిల్లీలో రెండు సార్లు కౌన్సిలర్‌తరువాత మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు పార్టీ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి కూడాఒకసారి ఢిల్లీ మేయర్ అభ్యర్థిగానూ పోటీపడింది. ఇప్పుడు ఈమె ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి గతంలో షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్,

అతిషి ఇప్పుడు రేఖా గుప్తాబీజేపీ తరఫున రెండో మహిళా ముఖ్యమంత్రిస్వస్థలం హర్యానాలోని జింద్ జిల్లా, జులానా సబ్ డివిజన్ నం దిగ్ఢ్ ఊరు తండ్రి జైట్క భగవాన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ తను ఢిల్లీకి బదిలీ కాగా, కుటుంబం మొత్తం ఢిల్లీకి షిఫ్ట్ అయ్యింది ఆ కుటుంబానిది రాజకీయ కుటుంబం కా దు.ఆమె కుటుంబసభ్యులు జులానాలో ధాన్యం మార్కెట్‌లో చిన్న వ్యాపారం. అడితీదార్లు భర్త మ నీష్ గుప్తా ఢిల్లీలోనే స్పేర్ పార్ట్స్ వ్యాపారం తను రాజకీయాల్లో లేడు భార్యకు బలమైన మద తు దారు కుమార్తె హర్షిత కూడా తండ్రికి వ్యాపారంలో సాయం చేస్తుంటుంది ఇదీ ఆమె కుటుంబ నేపథ్యం.

# నాటుసారా పట్టుకున్న సాలూరు టౌన్ పోలీసులు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,ఫిబ్రవరి 20,** సాలూరు పట్టణం లో గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద ఇద్దరు మహిళలు నాటు సారా తో పట్టుబడ్డారు. అందులో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక మ హిళ, సాలూరు టౌన్ ఎరుకుల వీధికి చెందిన ఒక మహిళ వారి వద్ద నుండి నాటు సారా ప్యాకెట్లు1500 (150లీటర్లు ) స్వాధీనం చేసుకుని తదుపరి ఆ మహిళలను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని, గతంలో కూడా వారిపై నాటు సారా కేసులు ఉన్న వారిపై క్రైమ్ హిస్టరీ షీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరించామని,ప్రస్తుతం కొంతమంది మీద కొత్తగా హిస్టరీ షీట్స్ కూడా ఓపెన్ చేయడం జరిగిందని,మత్తు పదార్థాలు అయినా నాటు సారా, గంజాయి అక్రమంగా రవాణా చేసిన నిల్వ ఉంచినా,అమ్మినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది సాలూరు పట్టణ సీఐ బొమ్మి డి అప్పలనాయుడు తెలిపారు.

# నూతన వివాహ మహోత్సవంలో పాల్గొన్న గుర్రంపోడు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్



**గుర్రంపోడు ఫిబ్రవరి 20 :** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి పిట్టలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి యాదగిరి చిన్న కుమారుడైన కాంగ్రెస్ యువజన నాయకుడు బైరి బాలకృష్ణ వివాహ మహోత్సవంలో,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మరి రెడ్డి యాదగిరి రెడ్డి , మాజీ ఎంపీటీసీ కట్ట నర్సింహా, కాంగ్రెస్ మండల నాయకులు మారపాక అంబేద్కర్, బొల్లం సత్యనా రాయణ,మరెడ్డి దయాకర్ రెడ్డి, ఎండీ అస్లాం బాబా, బొల్లం కృష్ణ, కట్ట వెంకటేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ఓదెల : ఫిబ్రవరి 20 :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీసులు మీ కోసం కార్యక్ర మంలో భాగంగా, పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థిని- విద్యార్థులకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, విద్యా ర్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని సూచించారు.వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయానికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలన్నారు. జిల్లాలోనే ఓదెల మండలం విద్యార్థులు 100% ప్రథమ స్థానంలో ఉండాలి అని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ధైర్యంగా ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని ఎస్సై రమేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏ పోటీ పరీక్షల కైనా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 20** వ్యవసాయ, అనుబంధ శాఖల రాయితీలు మరియు ఇతర పథకాల లబ్ధి కొరకు రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతి రైతు విశిష్ట సంఖ్యను పొందాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. మధుసూదన్ రావు అన్నారు. పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతానికి వెబ్ల్యాండ్ లో ఉన్న అందరి రైతులకు విశిష్ట సంఖ్య నమోదును పూర్తి చేయాలని ఒకటి లేదా రెండు రోజులలో డి పట్టా, ఆర్వో ఎఫ్ ఆర్ భూములకు కూడా ఆప్షన్ వస్తుంది కాబట్టి గ్రామాలలో రైతులందరికీ విశిష్ట సంఖ్య పొందడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ రైతులు అందరికీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట నష్ట పరిహారాలు పంట రుణాలు ఎరువులు, విత్తనాలు రాయితీలు పొందుటకు ఈ విశిష్ట సంఖ్య ఉపయోగపడుతుందని కాబట్టి త్వరితగతిన రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు అలాగే రైతులు వేసిన అన్ని పంటలను ఈ పంట ద్వారా నమోదు చేయాలని ఎరువులు విత్తనాల పంపిణీ విషయమై జాగ్రత్తగా ఉండాలని కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే .తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# డోనాల్ ఏరియా నుండి మార్కెట్ ఏరియా వరకు ప్రధాన రహదారిపై ఇరు వైపులో ఉన్న ఇసుక మేటలను

**జెసిబి ట్రాక్టర్ తో పూడ్చి శుభ్రపరచిన పంచాయతీ కార్యదర్శి తిరుపతి**



**సిర్పూర్ టౌన్: ఫిబ్రవరి 20** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేం్ద దంలో డొన్లోడ్ ఏరియా నుండి వీక్లీ మార్కెట్ వరకు ప్రధాన రహదారిపై ఉన్న ఇసుక మెట లను సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచా యతీ కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో గ్రామ పంచా యతీ సిబ్బందితో జెసిబి ట్రాక్టర్ తో పూడ్చి శుభ్ర పరిచారు.పంచాయతీ కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ..సిర్పూర్ (టి) ప్రధాన రహదారి గుండా కాగజ్ నగర్ కౌటాల వెళ్లే ప్రధాన రహదారి డోనాల్డ్ ఏరియా నుండి వీక్లీ మార్కెట్ వరకుప్రధాన రోడ్డు ఇరువైపులా జామై ఉన్న ఇసుక మెటలతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభ విస్తున్నాయని తమ దృష్టికి రావ డంతో వాహన దారులకు ఇబ్బంది కలగకుండా ఉదయం నుండి గ్రామ పంచాయతీ సిబ్బ ంది తో కలిసి డోనల్ ఏరియా నుండి వీక్లీ మార్కెట్ వరకు ప్రధాన రహదారిపై ఇరు వైపులా ఉన్న ఇసుక మెటాలను జెసిబి ట్రాక్టర్ తో పూడ్చి శుభ్రపరచామని, సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచా యతీ కార్యదర్శి తిరుపతి అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు:ఫిబ్రవరి20** :కేసాని సుదర్శన్ రెడ్డి- అరుణ దంపతుల ఏకైక పుత్రిక కళ్యాణి రెడ్డి-ప్రశాంత్ రెడ్డి ల వివాహ మహోత్సవం గురువారం హైదరాబాదు బి.యన్.రెడ్డి నగర్ లోని బీ డి రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండలం పాశంవారి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి - వారి సతీమణి పాశం వారి గూడెం మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశా రు.ఈ కార్యక్రమంలో పాశం గోపాల్ రెడ్డి కుమార్తె మంద పుష్పలత,బావ మరుదులు వెంకట నారాయణ రెడ్డి,భూపాల్ రెడ్డి,రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జుర్ కు డి ఎస్సీ 2008లోఉద్యోగాలు సాధించిన ఐదుగురు ఉపాధ్యాయులు





**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 20,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జుర్ మండలానికి 2008డి ఎస్సీ లో ఉద్యో గాలు సాధించిన ఐదుగురు ఉపాధ్యా యులను నియమితులైనట్లు మండలవిద్యాధికారి సునీతా తెలిపారు. వారిలో నల్గురు విధులలో చేరినట్లు వెల్లడించారు. కుకూడా మండలప్రాదమికొన్నత పాఠశాల ఇద్దరు,కుష్ణపల్లి ప్రాదమికొన్నత పాఠశాలకు ఒకరు, బుజాడి వాడకు ఒకరు నియమితులైయ్యారని పేర్కొన్నారు.ఎల్కపల్లి (బి )గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు విధుల్లో చేరవాల్సిఉందన్నారు.

# ఏసీబీ వలలో భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండల వ్యవసాయ శాఖా అధికారి సాయి శంతన్ కుమార్



**భద్రాద్రి జిల్లా,అశ్వాపురం : ఫిబ్రవరి 20:**పత్తి అమ్ముకునేందుకు రైతుకు కూపన్ ఇవ్వడానికి రూ. 30 వేలు డిమాండ్ చేసిన వ్యవసాయ అధికారి..రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ వై. రమేష్.

# చిత్తూరులో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్యే

**మొదటిసారి చిత్తూరులో అందుబాటులోకి ఏబీసీ కేంద్రం**
**వీధి కుక్కల జనాభా నియంత్రణకు పటిష్ట చర్యలు**
**: కలెక్టర్ సుమిత్ కుమార్**
**ప్రజలకు ఉపయోగపడే మంచి పని**
**: ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు జిల్లా ఫిబ్రవరి, :** వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం చిత్తూరు నగరపాలక సంస్థ వాహనాల షెడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "అనిమల్ బర్త్ కంట్రోల్" కేంద్రాన్ని (ఏబీసీ) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. రూ.15 లక్షలు కలెక్టర్ గారి ప్రత్యేక నిధులతో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు, వ్యాక్సినేషన్ చేయడానికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. చిత్తూరు నగరపాలక పరిధిలో సుమారు 7-8 వేల వీధి కుక్కలు ఉన్నట్టు అంచనా ఉందని.. వీటి జనాభాను నియంత్రించకుంటే భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున.. నగరపాలక పరిధిలో రూ.15 లక్షల వ్యయంతో ఏబీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాల్సిన సందర్భంలో తిరుపతిలోని ప్రైవేట్ వైద్యులు, ఎన్జీవోల మీద ఆధార పడాల్సి వచ్చేదని.. ఈ కార్యక్రమం అమలులో జాప్యం జరుగుతు న్నందున.. చిత్తూరు లోనే మొదటిసారిగా ఈ కేంద్రాన్ని ఏర్పా టు చేసిన ట్లు చెప్పారు. రాబోయే రెండు ఏళ్లలో సుమారు 5 - 6 వేల కుక్కలకు ఈ కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వాక్సినేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వీధి కుక్కల జనాభాను నియంత్రించవచ్చని చెప్పారు. ఆపరేషన్లు నిర్వహించడంపై జిల్లాలోని పశు వైద్యులు పదిమందికి రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆపరేషన్ల నిర్వహణకు సంబంధించి మొత్తం డేటాను ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ముఖ్యమైన ఇలాంటి మంచి పనులు చేయడంలో కలెక్టర్ గారు ఎంతో ముందుంటారని అభినందించారు. నగరంలో కుక్కల జనాభాను నియంత్రించడం ద్వారా మనుషులకు చాలా మేలు జరుగుతుందన్నారు. నగరపాలక పరిధిలోని అన్ని వార్డులలో నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని వీధి శులకాల జనాభాను నియంత్రించడానికి కృషి చేయాలన్నారు. ఫలితంగా స్థానిక ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏబీసీ కేంద్రంలోని విభాగాలను, ఆపరేషన్ విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జెడి డా.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏడీ డా.చంద్రశేఖర్, నగరపాలక, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా సిర్పూర్ ఆడబిడ్డ మెతుకు హేమలత పటేల్



**సిర్పూర్ టౌన్: ఫిబ్రవరి 20,**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కు చెందిన మెతుకు హేమలత పటేల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉన్నా రు. వారి సొంత ప్రాంతం సిర్పూర్ అయినప్పటికీ కరీంనగర్ అడ్వకేట్ వృత్తి లో ఉంటూనే సామాజిక కార్యమాల్లో పాల్గొంటూ హేమలత ఫౌండేషన్ ద్వారా గత ఐదు సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ సమాజం లోని పేద, బడుగు బహీనవర్గాలకు సేవలు అందిస్తున్నాను. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ విద్య, ఉపాధి, ఉపాధ్యాయ సంక్షేమం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడే సమర్థమైన నాయకత్వం అవసరమైంది. పట్టభద్రుల హక్కులను కాపాడేందుకు, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి, నిరుద్యోగ యువతకు అవకాశాలు పెంచేందుకు తాను సిద్ధంగా ఉన్నానంటూ ఎమ్మెల్సీ బరిలో కలదు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కొరకు వారి అభివృద్ధి కొరకు ప్రత్యేక మేనిఫెస్టో తో ముందుకు వెళుతుంది. మేనిఫెస్టో, వివరాలు: ప్రభుత్వం హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి పై పోరాటం మహిళ రక్షణ సంక్షేమం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పట్టభద్రుల కోసం జిల్లాల వారి గా ప్రతి 3 నెల లకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించడం యువత ని మండలాల వారిగా క్రీడారంగం లో ప్రోత్సహించడం ప్రభుత్వ పోటీ పరీక్షల కు ఉచిత శిక్షణ అందించడం జిల్లా లాలోకి కంపెనీలా స్థాపనకు కృషి చేయడం మహిళ పట్టభద్రుల కోసం కుటిరా పరిశ్రమలను స్థాపించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్య ల పై చట్ట సభలో పోరాటం చేస్తాను పట్టభద్రులకు అవసరం వున్నా ప్రతి చోట ఉన్నత విద్యా కోసం కళాశాలను స్థాపించడంన్యాయవాదుల సంక్షేమం మరియు సమస్య ల పై పోరాటం పట్టభద్రుల అభివృద్ధికి కోసం ప్రైవేట్ మరియు ప్రభుత్వ అనుసధానము తో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాను పట్టభద్రులు ఏ రంగం లో టాలెంట్ వున్నా వెన్ను తట్టి ప్రోత్సహిస్తాను ప్రతి పట్టభద్రుడి కి జవాబుదారినిగా ఉండి వారి సంక్షేమం నిత్యం పాటు పాడుతాను మహిళ అభ్యర్థి గా మహిళల సంక్షేమం తో పాటు మహిళ శక్తిని సమాజం కి చూపిస్తాను
ఈ ఎన్నికలు పట్టభద్రుల భవిష్యత్తును నిర్ధేశించనున్నాయి. పట్టభద్రులు తమ తొలి ప్రాధాన్యత ఓటు (1) మెతుకు హేమలత పటేల్ కు వేసి గెలిపించాలని, పట్టభద్రుల హక్కులను పరిరక్షించాలని, నిరంతరం వారికి అందుబాటులో ఉంటానని తమదైన శైలిలో ప్రచారంతో ఎమ్మెల్సీ అభ్యర్థి మెతుకు హేమలత పటేల్ పట్టభద్రుల ముందుకు వెళుతు తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు.

# ప్లాస్టిక్ కప్‌లో వేడి వేడిగా టీ తాగుతున్నారా? అయితే మయలోకానికి సిద్ధం కావాల్సిందే!



ప్లాస్టిక్ కప్‌లో టీ తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే వాదనకు మద్దతు ఇవ్వడానికి పరిమిత శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. అయినప్పటికీ, ప్లాస్టిక్ కప్పుల నుండి వేడి పానీయాలు తాగడం గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే వేడి ప్లాస్టిక్‌లోని రసాయనాలు ద్రవంలోకి లీక్ అయ్యేలా చేస్తుంది. ప్లాస్టిక్ కప్పులను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రసాయనాలు, బిస్ ఫినాల్ ఎ (బిపిఎ) మరియు థాలేట్స్ వంటివి, హార్మోన్ల అంతరాయాలుగా గుర్తించబడ్డాయి. ఈ రసాయనాలు శరీరంలోని సహజ హార్మోన్ల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి, ఇది క్యాన్సర్ సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్లాస్టిక్ కప్పు వేడి టీ వంటి వేడి ద్రవంతో నిండినప్పుడు, ప్లాస్టిక్ నుండి రసాయనాలు పానీయంలోకి లీక్ అయ్యే ప్రమాదం ఉంది. అధిక ఉష్ణోగ్రతలు ఈ లీచింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ప్లాస్టిక్ కప్పుల వాడకం , క్యాన్సర్ ప్రమాదం మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని చూపించే అధ్యయనాలు పరిమితం. అయితే, కొన్ని అధ్యయనాలు వంటి ప్లాస్టిక్‌లలోని రసాయనాలకు గురికావడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ , ఇతర హార్మోన్-సంబంధిత క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. ప్లాస్టిక్ కప్పుల వాడకం క్యాన్సర్ ప్రమాదంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, పునరుత్పత్తి సమస్యలు ఉన్నాయి. ప్లాస్టిక్ కప్పులు సాధారణంగా పాలీస్టైరిన్ (స్టైరోఫోమ్), పాలీప్రొపైలిన్ వంటి వివిధ రకాల ప్లాస్టిక్‌లతో తయారు చేయబడతాయి. పాలీస్టైరిన్ వేడిచేసినప్పుడు స్టైరిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది, ఇది క్యాన్సర్ కారకంగా పరిగణించబడుతుంది. పాలీప్రొపైలిన్ సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది, అయితే ఇది వేడిచేసినప్పుడు ఇతర రసాయనాలను కూడా విడుదల చేయవచ్చు. ముందు జాగ్రత్తలు: క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి, ప్లాస్టిక్ కప్పులలో వేడి పానీయాలు తాగడం మానుకోవడం మంచిది. బదులుగా, గాజు, సిరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ఇతర పదార్థాలతో చేసిన కప్పులను ఉపయోగించడం మంచిది. ప్లాస్టిక్ కప్పులో టీ తాగాలా వద్దా అనేది వ్యక్తిగత ఎంపిక. ప్లాస్టిక్ కప్పుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి మీరు ఆందోళన చెందుతుంటే, ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం మంచిది.

## కుంగ్ ఫు,కరాటే విద్యలతోనే ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసం ఆడపిల్లలకు కుంగ్ ఫు , కరాటే తోనే భద్రత

**ప్రతి విద్యార్థి కుంగ్ ఫు ,కరాటే పై ఆసక్తి పెంపొందించుకోవాలి**

**ఎస్సై సుశీల షాద్ నగర్**



**షాద్ నగర్ ఫిబ్రవరి20:** సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్న త రంగాలలో రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ నేటి సమాజంలో కొందరు మహిళలూ తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫు , కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయి. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యా లు కీలకంగా ఉపయోగపడతాయి. ఈ కళలు శిక్షణ తీసుకోవడం ద్వారా మానసికంగా కూడా బలపడతారు. ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహద పడతాయి. ప్రతి తల్లితండ్రులు తమ తమ ఆడపిల్లలను కుంగ్ ఫు నేర్పించి వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలి. షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధించారు. కావున మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృడంగా ఉండాలి.

## రేఖా గుప్తా నాయకత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం



**షాద్ నగర్ ఫిబ్రవరి20:** ఢిల్లీ రాజకీయాల్లో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృ తమైంది. శ్రీమతి రేఖా గుప్తా గురువారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఆమె తీసుకోనున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాజధానికి కొత్త దిశను చూపనున్నాయి. రేఖా గుప్తా నాయకత్వం రేఖా గుప్తా బీజేపీ తరఫున శాలిమార్ బాగ్ నుంచి శాసన సభకు ఎన్నుకోబడి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగారు. ఆమె అనుభవం, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న నిస్వార్థ సేవా తత్వం ఢిల్లీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయి. నూతన పాలనలో ప్రధాన లక్ష్యాలు ఆమె నాయకత్వంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగంలో సంస్కరణలు, మహిళా భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఢిల్లీ ప్రజలు మరింత సురక్షితమైన, సమృద్ధిగల నగరంగా తమ రాజధాని మారాలని ఆశిస్తున్నందుకు ఈ కొత్త నాయకత్వం పటిష్టమైన విధానాలను తీసుకురానుంది. నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం రేఖా గుప్తాతో పాటు ఆరుగురు కొత్త మంత్రులు కూడా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఢిల్లీకి అభివృద్ధిని అందించడానికి ఈ మంత్రివర్గం సమష్టిగా పనిచేయనుంది. ఈ సందర్భంగా రేఖా గుప్తాకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం. అభినందనలతో అందే బాబయ్య బీజేపీ ఇంచార్జ్ షాద్ నగర్.

## నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా? ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..తుర్రున గుర్రు పెడతారు!

పసుపు పాలు, దీనిని "గోల్డెన్ మిల్క్" అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.



పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది: పసుపు పాలు మెదడులో డోపమైన్ , సెరోటోనిన్ స్థాయిలను పెంచుతాయి, ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడానికి , ఆందోళనను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది జ్ఞాపకశక్తిని , అభిజ్ఞా పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి మరియు చర్మంపై ముడతలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు పాలు చర్మాన్ని ఉంచడంలో సహాయపడతాయి.

# అందం కోసం నెయిల్ పాలిష్ వాడుతున్నారా.. ఈ క్యాన్సర్లు రావడం పక్కా!

నెయిల్ పాలిష్‌ను మహిళలు ముఖ్యంగా తమ అందాన్ని పెంచుకోవడానికి ఉపయోగిస్తారు. వివిధ రంగులు, డిజైన్‌లు అందుబాటులో ఉండటంతో, చాలా మంది దీన్ని అందం కోసం తప్పనిసరిగా ఉపయోగిస్తున్నారు. అయితే, దీని వినియోగం వల్ల కొన్ని అనర్థాలు కూడా కలగవచ్చు. నెయిల్ పాలిష్‌లో ఉండే రసాయనాలు, దీన్ని తొలగించేందుకు ఉపయోగించే నెయిల్ రిమూవర్లు, దీర్ఘకాలిక ఉపయోగం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గమనించాలి. అవేంటో చూద్దాం..
కెమికల్ ఎలర్జీలు :నెయిల్ పాలిష్‌లో ఫార్మాల్డిహైడ్, టోల్యూయిన్, డిబ్యూటైల్ ఫథాలేట్ వంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి కొంతమందిలో అలర్జీ రియాక్షన్లు కలిగించవచ్చు. కొంతమంది నెయిల్ పాలిష్ వేసిన వెంటనే దద్దుర్లు, చర్మం ఎర్రబారటం, పొక్కులు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారికి ఈ రసాయనాలు హాని కలిగించవచ్చు. నెయిల్ పాలిష్‌ను తరచుగా వాడడం వల్ల గోర్లు బలహీనపడతాయి. పాలిష్‌లోని రసాయనాలు గోర్లలో తేమను తగ్గించి అవి పగిలిపోయేలా చేస్తాయి. దీన్ని నివారించడానికి, నెయిల్ పాలిష్ వాడకానికి మధ్య విరామం ఇవ్వడం ఉత్తమం. నెయిల్ పాలిష్ నుండి వచ్చే వాసన కొంతమందికి ఊపిరితిత్తుల సమస్యలు కలిగించవచ్చు. దీర్ఘకాలికంగా ఈ రసాయనాల వాసన పీల్చడం వల్ల మైగ్రేన్ తలనొప్పి, తల తిరగడం, అనారోగ్య సూచనలు కలగవచ్చు.




ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు , శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారు నెయిల్ పాలిష్ వాసన తక్కువ ఉండే ప్రోడక్టులను ఎంచుకోవడం మంచిది. కొంతమంది నెయిల్ పాలిష్‌ను ఎక్కువగా వాడడం వల్ల గోర్లు పసుపు రంగులోకి మారిపోతాయి. ఇది ప్రధానంగా డార్క్ కలర్స్ ఎక్కువగా ఉపయోగించినప్పుడు జరుగుతుంది. హార్మోన్ అసమతుల్యత :కొన్ని అధ్యయనాలు నెయిల్ పాలిష్‌లోని ఫథాలేట్స్ వంటి రసాయనాలు శరీర ంలోని హార్మోన్లను ప్రభావితం చేయగలవని సూచిస్తున్నాయి. దీని వల్ల గర్భధారణ సమస్యలు, హార్మోన్ ఇంబ్యాలెన్స్, తక్కువ ఫెర్టిలిటీ వంటి సమ స్యలు తలెత్తవచ్చు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఎక్కువగా నెయిల్ పాలిష్ వాడకూడదు. ఫార్మాల్డిహైడ్ వంటి కొన్ని రసాయనాలు దీర్ఘకాలికంగా నెయిల్ పాలిష్‌లో ఉండడం వల్ల క్యాన్సర్ కారకంగా మారే అవకాశం ఉంది. అయితే, చాలా కంపెనీలు ఇప్పుడు ఫార్మాల్డిహైడ్-ఫ్రీ నెయిల్ పాలిష్‌లు అందుబాటులోకి తెస్తున్నాయి. నెయిల్ పాలిష్ రిమూవర్ హాని :నెయిల్ పాలిష్ తొలగించడానికి ఉపయోగించే చేస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రసన్న హరికృష్ణ కె ఓయూ జెఏసి పూర్తి మద్దతు



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 20:**మెదక్ జిల్లాలో నిర్వహించిన ఓయూ జేఏసీ మీడియా సమావేశంలో ఓయూ జేఏసీ కన్వీనర్ బొమ్మ కంటి సత్యపాల్, నాయకు లు,సాయి,ఎల్చాల వంశీకృష్ణ,మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు మద్దతిస్తున్న అభ్యర్థులు ఆధిపత్య అగ్రవర్ణాలు కావడం కొన్ని దశాబ్దాలుగా ఒకే ఆధిపత్య కులం పోటీ చేస్తూ గెలుస్తూ వారికున్న రాజకీయ ఆర్థిక సామాజిక ఆధిపత్యంతో అత్యంత ఎక్కువ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రాతినిధ్యం లేకుండా చేయడం చూస్తున్నాం ఇకనైనా మేల్కొని ఈ వర్గాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలని అన్నీ తెలిసిన మేదావులు,పట్టబద్రులు,ఉద్యోగులు ఈసారి కచ్చితంగా మనలో ఒకడైన డా.ప్రసన్న హరికృష్ణ బహుజనుల ఆత్మీయ బంధువు ఓయూ పూర్వ విద్యార్థి,తెలంగాణ ఉద్యమకారుడు,వందలాది పోటీ పరీక్షల పుస్తకాల రచించి వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ప్రొఫెసర్ తన 19 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల, ఉద్యోగుల,నిరుద్యోగుల,విద్యార్థుల,ఆశయ సాధనకై మెదక్, నిజామాబాద,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా.ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రసన్న హరికృష్ణ గెలుపుతో బహుజనుల ఐక్యతను చాటాలని ఓయూ జేఏసీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి నాయకులు అనిల్ ప్రజాపతి,కోడూరు రఘు,రాజు ముదిరాజ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పరీక్ష సామాగ్రి అందజేత

**బిబిబి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత**

**కొమురవెల్లి:-** కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీ ఆర్ ఎస్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు అందజేశాడు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కొమురవెల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి లిపదకొండు వేల నూట పదహారులు ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి ఐదువేల నూటపదహారులు అంద జేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫౌండేషన్ సభ్యులు గజ్జె వెంకటేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లింల గ్రేవ్ యార్డ్ లో
# మౌలిక వసతులు కల్పించాలి

**మౌలాలి మాజీ కార్పొరేటర్ అమీనుద్దీన్**










**మేడ్చల్ మల్కాజ్గిరి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సర్వే నంబర్ : 278 రిజిస్ట్రేషన్ నంబర్ : 467/2019 వినాయక్ నగర్ 137 డివిజన్లో ముస్లిం గ్రేవ్ యార్డ్ ఉన్నది ఎన్నికల సమయంలో గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్న కి గ్రేవ్ యార్డ్ గురించి చెప్పడం జరిగింది విషయం ఏమనగా గ్రేవ్ యార్డ్లో అన్నీ పెద్ద పెద్ద గుండ్లు ఉన్నాయ్ అయితే ఎవరయినా చనిపోతే దహనసంస్కారాలు చెయ్యడానికి చాలా ఇబ్బంది అయితోంది కాబట్టి ఎమ్మెల్యే గారి చోరవతో ఈ రోజు మౌలాలి మాజీ కార్పొరేటర్ అమీనుద్దీన్ మరియు మాజీ వార్డు మెంబర్ షేక్ ఫరీద్ మసీద్ ఈ మహమ్మదీయా కమిటీ సభ్యులు గ్రేవ్ యార్డ్ కి మున్సిపాల్ ఏఈ సత్యలక్ష్మి వర్క్ ఇన్స్పెక్టర వెంకటేష్ మరియు సాగర్ వారిని గ్రేవ్ యార్డ్ కి పిలిచి వారితో ఈ యొక్క గ్రేవ్ యార్డ్ లో ఉన్న సమస్య కోసం అంచనా వేసి తక్షణం 50,00,000/- రూపాయలు కావల్లని కోరడం జరిగింది.

# 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,**
**కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అందించారు.**

**మేడ్చల్ ఉప్పల్ :** మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమురి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా : మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఫిబ్రవరి20:** హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్‌రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రెస్ మీట్



**సిద్దిపేట:** మేము వెనుకబడిన తరగతుల అభి వృద్ధి శాఖ సిద్దిపేట జిల్లా యందు క్లాస్ పోర్త్ ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులుగా ప్రీ మెట్రిక్ హాస్టల్ లో గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్నాము గతంలో మాకు జీతాలు వచ్చేవి కానీ గత 13 నెలలుగా జీతాలు రావడం లేదు ఎందుకని ఆఫీ సర్ల దగ్గరికి వెళ్లి అడగగా మీ కంటిన్యూషన్ ఆర్డర్లో 28 మంది మాత్రమే వచ్చాయి మిగతా 21 మందికి రాలేదు. అందుకనే జీతాలు చేయడం లేదని తెలిపారు అలా అయితే ఎక్కువ మందిని ఎలా తీసుకున్నారనే విషయం ఇంతవరకు బోద పడలేదు. మరి గతంలో ఎలా వచ్చాయో తెలపడం లేదు ఆఫీస్ లో అడగగా మీ గురించే కమిషనరేట్ కు లెటర్ పంపాము వచ్చే వరకు వెయిట్ చేయండి అన్నారు అలా అడిగి ఐదు నెలలు ముగిసింది ఇంత వరకు ఎటువంటి స్పందన లేదు కమిషనరేట్ వెళ్లి అడగగా తప్పు ఒకరు చేస్తే న్యాయం ఇంకొకరి దగ్గర ఎందుకు అడుగుతున్నారని అన్నారు. ఈ సమస్యను ప్రజాదర్బార్ లో కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు ఇప్పుడు ఆ 21 మంది విధులు నిర్వర్తిస్తున్నారు జీతాలు రావట్లేదని కుటుంబ పోషణ భారంగా ఉందని కిరాయిలు కట్టుకోవడం చాలా ఇబ్బందిగా మారిందని పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టుడు కూడా ఇబ్బంది అవుతుందని చాలా బాధతో ఉన్నారు ఎన్నిసార్లు వెళ్లి అడిగినా ఎవరు ఎటువంటి స్పందన ఇవ్వడం లేదు గతంలో మమ్మల్ని తీసుకున్న ఆఫీసర్ కూడా ఎలా తీసుకుందో కూడా తెలపడం లేదు మా పరిస్థితి ఇప్పుడు చాలా ఇబ్బందికరంగా ఉంది కావున మానవత్వం దృశ్య ఆలోచించి ప్రీమియర్ కాస్ట్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులకు చేసినన్ని రోజులు జీతభత్యాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకొని మా కంటిన్యూషన్ జీవో ఇప్పించగలరని ఈ వేదికగా అందరికీ బాధాతృప్త హృదయాలతో వేడుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి సిద్దిపేట ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి,జి శ్రీకాంత్,ఈ కృష్ణ,కే.భిక్షపతి,లక్ష్మి, కల్యాణి,యశోద, డి. జ్యోతి, ఏం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష మృత భాష కారాదు
# విశ్వశాంతి లో మాతృభాషా దినోత్సవం





**సత్తుపల్లి ఫిబ్రవరి 20** :ఒక భాషను చదవటం,రాయటం,మాట్లాడటం మరచిపోతే కాలక్రమేణా అది మృత భాషగా మారుతుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం( ఫిబ్రవరి 21) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయం లో గత రెండు రోజులుగా విద్యార్థులకు మాతృభాష పట్ల అవగాహన కొరకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. 100 వేమన పద్యాలను చూడకుండా అనర్గళంగా అప్పగించిన 25 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ బెంగాల్లో మాతృభాష అమలు కోసం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన బెంగాలీ విద్యార్థుల త్యాగాలకు నివాళిగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ మాతృభాష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్ఎస్కో పిలుపు మేరకు 1999 నుంచి ప్రపంచవ్యాప్తంగా 188 దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రపంచంలో సుమారు 7000 భాషలు ఉండగా వాటిలో 2400 భాషలు అంతరించిపోవడం జరిగిందన్నారు. మాతృభాష చదవటం ,రాయటం, మాట్లాడటం తగ్గడం వలనే ఈ దుస్థితి కలిగినట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాల దృశ్య ఆంగ్లము తదితర పర భాషలు నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాషను మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శైలజ, రమణమూర్తి, మణి , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో హిమోగ్లోబిన్ పరీక్ష శిబిరం







**మేడ్చల్ జవహర్ నగర్:** జవహర్ నగర్ లోని శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ ల సంయుక్త ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఉచితంగా హిమోగ్లోబిన్ శాతం పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యు లు డాక్టర్ లలిత రామన్, కే.పురుషోత్తం, ప్రిన్సిపాల్ ఈ.శైలజ మాట్లాడుతూ శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ప్రారంభించిన ఈ ఉచిత పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు యోగ, ధ్యానము, సుదర్శన క్రియ నిర్వహిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ రాగిజావా, పండ్లు చిరుధాన్యాలను అందజేస్తామన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా బాగుండాలనే ఉద్దేశంతో ఈరోజు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తెలుసుకునేందుకు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తహీనత లక్షణాలు కలిగిన విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ ద్వారా ఉచితంగా ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేయడం జరిగిందని చెప్పారు.రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో వారు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. తమ విద్యార్థుల కోసం శిబిరం ఏర్పాటు చేసినందుకు జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ సంస్థలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో దామోదర కృషి అమోఘం..



**జహీరాబాద్:** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు మాదిగలు చేస్తున్న పోరాటం మరియు మాదిగల కల సాకారం చేయుటలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనరసింహ కృషి అమోఘమని, ఆయన చేసిన ప్రత్యేక కృషి వలన మాదిగల కల సహకారమైందని దళిత సామాజిక కాంగ్రెస్ యువ నాయకులు మీది దొడ్డి రాజీవ్ అన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ కొరకు దశాబ్ద కాలాలుగా మాదిగలు పోరాడుతూనే ఉన్నారని గత కొన్ని సంవత్సరాల క్రితం నాలుగు సంవత్సరాలు వర్గీకరణ మాదిగ మరియు ఉప కులాల ఫలాలు పొందినప్పటికీ కొన్ని కారణాల మూలంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేయడం జరిగింది. తిరిగి మళ్లీ ఈ ఆగస్టు 1 వ తేదీ జస్టిస్ చంద్ర చూడ్ సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయ మూర్తుల ధర్మాసనం వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే వెసులు బాటు కల్పించింది తీర్పు వెళ్ళబడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర శాసన సభ సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణ అమలు చేసే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ అవుతుందని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్తర్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఫిబ్రవరి 4,5 తేదీల్లో ప్రత్యేక సమావేశం పెట్టి ఎవరి జనాభా ఎంత అనే అనుగుణంగా రిజర్వేషన్ పంపకాలు చేయడం జరిగింది. అసెంబ్లీలో సమావేశంలో వర్గీకరణ చేయు టకు విశేషంగా కష్టపడిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి ఫలించిందని గర్వంగా చెప్పవచ్చు. దామోదర్ రాజనర్సింహ కృషి చేయడం వల్లనే రాష్ట్రంలో మాదిగ రిజర్వేషన్ జరిగినది కావున మాదిగ మరియు అనుబంధ కులాలు మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మంచి పని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజల మన్నలను పొందుకుంటామని కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ మీది దొడ్డి అన్నారు.. ఈ సమావేశంలో యల్ వేణు టి ఆర్ సి పి జిల్లా నాయకులు, దామగళ్ళ మురారి, సామాజిక నాయకులు మోయిస్, దళిత సామాజిక నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్ తో
# ఫోరమ్ ఫార్ ఆర్టీఐ సమావేశం



**తిరుపతి జిల్లా:** ఎఫ్ ర్ టీ ఐ జాతీయ కమిటీ మరియు జాతీయ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ సూచనల మేరకు, జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో,ఆంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రేవతి ల సారథ్యం లో,తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ,జిల్లా బి సి వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.చంద్ర శేఖర్ సమావేశం అయ్యి, పాఠశాల, కళాశాలల విద్యార్థులు,బాలికలు రక్షణ, సంక్షేమం కోసం ఆంధ్ర లోని కొత్త గవర్నమెంట్ అందించే పథకాలు,విద్యార్థులకు మంచి హాస్టల్ సదుపాయాలు,అన్ని హాస్టల్స్ లో పరిశుభ్రత ఉండేవిధంగానూ, పిల్లలకు పౌష్టికాహార బోజనము అందేలా చూడాలని,మీ ఆధ్వర్యం లో గతం లో కంటే ఇంకా చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వివిధ శాఖల ద్వారా చిన్నప్పటి నుంచే బాల, బాలికలలో మంచి అభిరుచులును, మంచి ప్రవర్తన, ఆట,పాటలును ప్రోత్సహిస్తూ మంచి విలువలతో కూడిన విద్యను వారికి అందించాలని,ఎఫ్ ర్ టీ ఐ నేషనల్ జాయింట్ సెక్రెటరీ అజయ్ ప్రసన్న కుమార్ వారిని కోరారు.దానికి జిల్లా బి సి వెల్ఫేర్ ఆఫీసర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ,మీరు సూచించిన పై విషయాలు అన్నిటి మీద తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ ర్ టీ ఐ, నాయకత్వాలు,కార్యకర్తలు అందరూ ఆర్టీఐ చట్టం ద్వారా అన్ని గవర్నమెంట్ శాఖల అధికారుల లో,ప్రజల పట్ల జవాబు దారి తనాన్ని పెంచేలా కృషి చేస్తుందని చంద్ర శేఖర్ అజయ్ వివరించారు.ఈ సమా వేశంలో రాజ్యాంగ చట్టాలతో కూడిన ఫోరమ్ ఫార్ ఆర్టీఐ నూతన పుస్తక ప్రచుర ణను,నూతన కాలెండర్ ను చర్ ఫోరమ్ ఫార్ ఆర్టీఐ జిల్లా, రాష్ట్ర,జాతీయ నాయకత్వాలు ఆఫీసర్ అందచేయటం జరిగింది. కార్యక్రమంలో ఎఫ్ ర్ టీ ఐ జిల్లా అధికార ప్రతినిధి డి.కరాటే చంద్ర శేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ బి.వెంకట్,జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ జీ.సూర్య కుమారి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రాయ్,జిల్లా జాయింట్ సెక్రటరి కె.అనిల్ కుమార్, తిరుపతి మహిళా నాయకులు సుజాత,తిరుపతి పట్టణ సెక్రటరీలు వేణు గోపాల్,శివ, తిరుపతి పట్టణ నాయకత్వాలు షోభావతి, రాణి, ప్రవీణ్,నగరి, పుత్తూరు నియోజకవర్గం అధ్యక్షులు జయలక్ష్మి, గోపి పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకో

**-సంజయ్ పై వచ్చే విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు నిన్నొచ్చిన సునీల్ రావే దిక్కయ్యాడా..?**
**-బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు వినోద్ రావు, స్మార్ట్ సిటీ ప్రదాత,బిజెపి లోకి వెళ్ళగానే బండి సంజయ్ స్మార్ట్ సిటీ ప్రదాతనా**
**-సునీల్ రావు తీరును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది**
**-మాజీ మేయర్ సునీల్ రావు చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం**




**కరీంనగర్, ఫిబ్రవరి 20** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ శేర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ లనరేంద్ర మోడీ గుజరాత్ లో నాడు ఎమ్మెల్యే కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వీరిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్టేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి సునీల్ రావు పై ధ్వజమెత్తారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపి యేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న వచ్చిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్ల నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ, పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు.టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాన సునీల్ రావు ఈరోజు బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పోల్చడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందని నీ డొర్ల సంగతి అవినీతి బాగోతం బహిర్గతం చేస్తే నువ్వు తట్టుకోలేవని హెచ్చరించారు.బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం కండువాలు మార్చే సునీల్ రావు గత 35 సంవత్సరాల నా రాజకీయ జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా భుజాన వేసుకున్న నేను ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా గానీ పార్టీని వీడకుండా నిబద్ధతతో పని చేశానని కన్నతల్లిలాంటి పార్టీని నమ్ముకున్నాను తప్ప నీలాగ పార్టీ అధికారం కోల్పోగానే ఎత్తేసి పోలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నన్ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని సునీల్ రావు గుర్తెరగాలని నికార్సైన కాంగ్రెస్ వాదిగా నిబద్ధత కలిగిన పార్టీ సైనికుడిగా నా రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్లోనే కొనసాగిందని కొనసాగుతుందని సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆగొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఖబర్దార్ సునీల్ రావు ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎండీ తాజ్,శ్రవణ్ నాయక్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి విక్టర్, జీడీ రమేష్, అస్తపురం రమేష్,మ్యాకల నర్సయ్య, జూపాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్, సిరాజుద్దీన్, ఖమ్రుద్దీన్, ఖలీల్,షైన్నా,భారీ, బషీర్, అమెర్, మాసూమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# హంసనీతి శతకం పుస్తకము
## ఆవిష్కరణ రచయిత గుర్రం అంజయ్యకు ప్రశంసలు

**సిరిసిల్ల/బోయిన్ పల్లి, ఫిబ్రవరి 20 :** హంసనీతి శతకము పుస్తకమును గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ విలాసాగర్ హై స్కూల్ హెచ్ఎం బొలగం శ్రీనివాస్, బోయినిపల్లి హై స్కూల్ హెచ్ఎం కొను భూమ య్యతో పాటు వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలనూరులో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఈ పుస్తకం రచించిన గుర్రం అంజ య్యను అభినందించారు. శతకంలో కవి సంఘ నీతి, రీతులను కవి చక్కగా వివరించారని విద్యార్థులకు ఉపయోగపడేలా ఉందని అతి



థులు ప్రశంసించారు. గుర్రం అంజయ్య రానున్న రోజుల్లో మరెన్నో పుస్తకాలను విద్యార్థుల భవిష్యత్తు కోసం రచించి మంచి గుర్తింపు పొందాలని హెచ్ ఎం బొలగం శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండలం తంగళ్లపెల్లి మండలం ఇల్లంతకుంట మండలంతెలుగుఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# ప్రసన్న హరికృష్ణ కె ఓయూ జెఎసి పూర్తి మద్దతు

**మెదక్ పిబ్రవరి 20**
మెదక్ జిల్లాలో నిర్వహించిన ఓయూ జేఏసీ మీడియా సమావేశంలో ఓయూ జేఏసీ కన్వీనర్ బొమ్మ కంటి సత్యపాల్, వం శీకృష్ణ, మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు మద్దతిస్తున్న అభ్యర్థులు ఆధిపత్య అగ్రవర్ణాలు కావడం కొన్ని దశాబ్దాలుగా ఒకే ఆధిపత్య కులం పోటీ చేస్తూ గెలుస్తూ వారికున్న రాజకీయ ఆర్థిక సామాజిక ఆధిపత్యంతో అత్యంత ఎక్కువ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రాతినిధ్యం లేకుండా చేయడం చూస్తున్నాం ఇకనైనా మేల్కొని ఈ వర్గాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలని అన్నీ తెలిసిన మేదావులు,పట్టబద్రులు,ఉద్యోగులు ఈసారి కచ్చితంగా మనలో ఒకడైన డా.ప్రసన్న హరికృష్ణ బహుజనుల ఆత్మీయ బంధువు ఓయూ పూర్వ విద్యార్థి,తెలంగాణ ఉద్యమకారుడు,వందలాది పోటీ పరీక్షల పుస్తకాల రచించి వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ప్రొఫె



సర్ తన 19 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల, సాధనకై మెదక్,నిజామాబాద,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా.ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రసన్న హరికృష్ణ గెలుపుతో బహుజనుల ఐక్యతను చాటాలని ఓయూ జేఏసీ పిలు పునిచ్చింది ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి నాయకులు అనిల్ ప్రజాపతి, కోదూరు రఘు, రాజు ముదిరాజ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రభుత్వం ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించండి

**ఇఫ్తార్ వేళల్లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి, ట్రాఫిక్ చాలన్లను మినహాయించండిఫుట్ పాత్, చిరు వ్యాపారులు, హోటళ్లు, హరీస్ స్టాల్స్, కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయల షాపులకు మినహాయింపు కల్పించండి జిల్లా కలెక్టర్ కు, ఏసీపీ కు, మున్సిపల్ కమిషనర్ కు, విద్యుత్ ఎస్ఈకి ఎంఐఎం నేతల వినతి పత్రం**

**కరీంనగర్, ఫిబ్రవరి 20**
మార్చి 2వ తేదీ నంచి పవిత్రమైన రమజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, ముస్లిం కాలనీల్లో అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మ ద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, టౌన్ ఏసీపీకి, నగ రపాలక సంస్థ కమిషనర్ కు జిల్లా ట్రాన్స్కో ఎన్పీడీసీఎల్ ఎస్ ఈలకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రం జాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో, మస్జిద్ లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుల వద్ద నీటి ట్యాంకర్ల ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు. నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. డ్రైనేజి లను శుభ్రపరచాలని, మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లకు ,మౌజన్ లకు జీతాలు రిలీజ్ చేయా లన్నారు. రంజాన్ నెల కోసం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విధంగా అన్ని మున్సిపల్ ఏరియాలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. దింతో




పాటు నగరంలో కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూర గాయలు, హోటల్స్, హరీస్ స్టాల్స్ లకు 24 గంటలు అం దుబాటులో ఉండే విధంగా చూడాలని , పుట్ పాత్ ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్ట కుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ కు.. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమ యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, ఏసీపీ లు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద శామియానాలు , వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ నెలకు సంబంధించి ఏర్పాట్లపై త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. అన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు..ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.. ఎంఐఎం నేతలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. పుట్ పాత్ ల పై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రంజాన్ నెలలో ఇఫ్తార్ తో పాటు సహార్ సమయాల్లో తనిఖీల పేరుతొ, చాలన్ల పేరుతో ఇబ్బందులు కలిగించద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని టౌన్ ఏసీపీకి కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అబ్దుల్లా ఆసిమ్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లి పాఠశాలలో స్వయంపాల దినోత్సవం

**మెదక్ :ఫిబ్రవరి 20 :** మెదక్ టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం తిమ్మాయిపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు వి కీర్తన్ ప్రధాన ఉపాధ్యాయులుగా,ఎంఈఓ గా, పి భరత్ ఉపాధ్యాయులుగా ప్రవీణ్ కుమార్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు మొదటి బహుమతి కీర్తన్ సింధూలకు అందించారు మిగతా విద్యార్థులకు



ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులుబృందంవిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు

# సరైన అనుమతులు లేకపోవడంతో కరీంనగర్ డెయిరీ ప్లాంట్ మూసివేత

**పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలురాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ** వేములవాడ మండలం అగ్రహారంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ డెయిరీ ప్లాంట్ కు సరైన అనుమతులు లేకపోవడంతో, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.పరిశ్రమల శాఖ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి అనుమతులు, రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి అనుమతులు, మున్సిపల్ శాఖ అనుమతులు మొదలగు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ



చేయగా, వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా లోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆద్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 9398684240 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# ధన రాజకీయాలను ఓడించాలి

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్**

**మెదక్ పిబ్రవరి 20**
కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ధన రాజకీయాలను ఓడించాలని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనను గెలిపించాలని కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా మెదక్ లో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ విద్యా వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారి వల్ల ఉపాధ్యాయులకు,ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రశ్నించారు.కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారన్నారు. 35 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చెర్మెన్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడంలో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతానని సిపిఎస్ సాధించేవరకు నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు.. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు .ఎస్జిటి టీచర్లకు లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఖచ్చితంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్న టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మా రావు మాట్లాడుతూ అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటారని సమస్యల పట్ల పోరాటం చేస్తారని, వాటిని సాధించుకునే క్రమంలో ఉపా ధ్యాయుల పక్షపాతిగా వ్యవహ రిస్తారన్నారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పూర్వ జిల్లా అధ్యక్షులు జే. రామ్ చంద్రం, ముత్యాలు, టిఎస్ యూ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు టిపిటిఎఫ్ సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నజీరోద్దీన్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మెదక్ మండల అధ్యక్షుడు పిండి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు

**మెదక్ కలెక్టరేట్ ఫిబ్రవరి 20**
గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో హవేలి ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలవడం జరిగింది. హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తాసిల్దార్ ద్వారా తీసుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ



పూర్తి చేయాలని , సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు , తమ ఓటు హక్కును ఈనెల 27వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు.సమావేశంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయం తో కలిసిజాతరకుఏర్పాట్లుచేయాలి.

**అదనపు కలెక్టర్ నగేష్**

**పాపన్నపేట,ఫిబ్రవరి,20,**
ఏడుపాయల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే మహ జాతర ఉత్సవాల ఏర్పాట్లు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కలిసి పనిచేసి 24వరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. ఈ నెల26నుండి28వరకు జరిగే మహా శివరాత్రి జాతర కు లక్షలాది భక్తులు తరలి రానున్న తరుణంలో భక్తులకు సౌకర్యాల కల్పన దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కలిసి పనిచేసి ఏర్పాట్లు చేయాలన్నారు. గురువారం ఆయన ఏడుపాయల ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...భక్తులకు



సరిపడ సౌకర్యాలు ని తెలిపారు. వృద్ధులు, నడవలేని వారికి ఇబ్బంది కలుగకుండా పార్కింగ్ నుండి రాజ గోపురం వరకు బ్యాటరీ ఆటోలు ఏర్పాటు చేయాలని. క్షేత్ర పరి సర ప్రాంతాల్లో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని. వాహనాల నిలు పుదల కోసం ఏర్పాటు చేసిన స్థలం వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఆలయం వద్ద శాశ్వతవసతులుకల్పించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు .ఈ నెల 24 వరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసేలా కృషి చేయాల సూచించారు. అంతకన్న ముందు ఆయన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . వీరికి ఆలయ సిబ్బంది శాలువాతో సత్కరించి అమ్మ వారి ప్రసాదాన్ని అందజేశారు.మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, తదితరులున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# టిఆర్ఎస్ (డి ) పార్టీరాష్ట్ర అధ్యక్షులు, నరాల సత్యనారాయణ అమ్మ నరాల లక్ష్మి స్వర్గస్తులైనారు

**నరాల సత్యనారాయణ తల్లిగారైన నరాల లక్ష్మీ సోమవారం 10:30 గంటలకు స్వర్గస్తులైనారు.**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20.** నరాల సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా, సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ గా, శ్రీ నరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్గా కొనసాగుతున్నారు నరాల సత్యనారాయణ మాతృమూర్తి నరాల లక్ష్మీ కల్లూరు మండలం పా యపూర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారు నరాల లక్ష్మి తన కుమారులైన నరాల సత్యనారాయణ ని నరాల సైదులు ని ఉన్నత చదువులు చదివించి భవిష్యత్తులో మంచి స్థితికి తీసుకొని వచ్చినారు వ్యవసాయ రంగంలో కష్టపడుతూ మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు. నరాల లక్ష్మి కి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో చిన్న కుమారుడైన నరాల సత్య నారాయణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారుతన మాతృమూర్తి నరాల లక్ష్మి చిన్నతనము నుంచి వ్యవసాయ రంగంలో కష్టపడుతూ నలుగురు బిడ్డలను పెంచి వారిని ఒక ఉన్నత స్థితికి తీసుకొచ్చిన మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు నరాల సత్య నారాయణ మాతృమూర్తి నరాల లక్ష్మీ పేరిట ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 17వ తారీఖున శ్రీనరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ తరఫున వస్త్ర దానం, అన్నదానం చేయడం జరుగుతుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

**జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20.** కొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధిక మవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్ అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచ క్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ,ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

**హెల్మెట్ ధరించండి లోనికి ప్రవేశించండి..! సిద్దిపేట రవాణా శాఖ**





**సిద్ధిపేట :** రోడ్డు భద్రతా నియ మాలు పాటించండి హెల్మెట్ ధరించండి ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని మోటర్ వెహికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ సూచించారు..గురువారం రవాణా శాఖ కార్యాలయం లో ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలోకి వచ్చే మోటర్ వాహనదారులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క భద్రతా ట్రాఫిక్ నియమాలపై వారికి పలు సూచనలు చేశారు.. ఆనంతరం మాట్లాడుతూ.. వాహనదారులు ఆర్టీవో కార్యాలయం వచ్చిన వారికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని మోటార్ సైకిల్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయవద్దని మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉంటుందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడం జరు గుతుందని అన్నారు.. ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ కు సంబంధించిన అన్ని దృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని మోటర్ వెహికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ పేర్కొన్నారు..ఫిబ్రవరి లో జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరించకుండా 45 మంది మృతి చెందారని గుర్తు చేశారు..నిత్యం రోడ్డు ప్రమాదాల ద్వారా అనేక మంది మోటార్ సైకిల్ ప్రయాణికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని తెలిపారు..దీనికి ప్రధాన కారణం వారు తలకు హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలను కోల్పోతున్నారని. రవాణా శాఖ అధికారులు ప్రజలకు రక్షణను దృష్టిలో ఉంచుకొని వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీవో కార్యలయం కు వచ్చే వాహన చోదకులు తప్పనిసరిగా ఎల్మెట్ ధరించి ఆర్టీవో కార్యాలయంకు రావాలని ఆర్టీవో అధికారులు పిలుపు నిచ్చారు...

# హత్యాయత్నం కేసులో నిందితుడికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20.** కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బత్తుల రామారావు హత్యాయత్నం కేసులో నిందితుడైన గుడిమల్ల జగదీష్‌కు నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు ప్రకటించారు. కేసు వివరాలు:భద్రాచలం రాజుపేటకు చెందిన పోసారపు జాన్ రాజు గుడిమల్ల యాదగిరి వద్ద రెండు పోర్షన్లలో ఒక పోర్షన్‌ను కొనుగోలు చేసి ఐదు నెలలుగా బట్టల షాప్ నిర్వహిస్తున్నాడు. మరో పోర్షన్‌లో గుడిమల్ల యాదగిరి కుటుంబం నివసిస్తున్నారు. యాదగిరి కుమారుడు గుడిమల్ల జగదీష్, షాప్ ప్రారంభించినప్పటి నుండి వివిధ రకాలుగా ఇబ్బందులు కలిగిస్తూ ఫ్లోరింగ్ రాళ్లు పగలగొట్టడం, గుట్కా ప్యాకెట్లు వేయడం వంటివి చేసేవాడు. జాన్ రాజు అతనిని పలుమార్లు హెచ్చరించినప్పటికీ కక్ష పెంచుకున్న జగదీష్, 2015 మే 27న జాన్ రాజు పెద్ద కుమార్తె పోసారపు హిందూ వర్షితపై కత్తితో దాడి చేశాడు. ఈ విషయం జాన్ రాజు భార్య ఫోన్ ద్వారా తెలియజేయగా, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం భద్రాచలం టౌన్ అడిషనల్ ఎస్సై మహమ్మద్ లాల్ మహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షుల వాంగ్మూలాలు తీసుకున్న అనంతరం, నిందితుడిపై నేరం రుజువయ్యింది. దీంతో, నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ప్రకటించారు. ప్రాసిక్యూషన్ బాధ్యతలు కారం రాజారావు నిర్వహించగా, భద్రాచలం టౌన్ సీఐ భరపాటి రమేష్, నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, బిసి ఎంపీసీ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) వై. సుధీర్ బాబు తదితరులు సహకరించారు.

# కరీంనగర్ లో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**-పట్టబద్రులు, ఉపాధ్యాయులను నేరుగా కలిసి నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు.**



**కరీంనగర్, ఫిబ్రవరి 20 :** ఉపాధ్యాయుల, పట్టబద్రుల సమస్యలు పరి ష్కారం కావాలంటే అది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని కరీంనగర్ నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరంలో ఎమ్మెల్సీ ఎన్ని కల ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేప థ్యంలో గురువారం రోజు భారతీయ జనతా పార్టీ నేత మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్టీ కార్యకర్తలతో కలిసి నగరంలోని కాశ్మీర్ గడ్డ ఉమెన్స్ డిగ్రీ కళాశాల, 33 వ డివిజన్ భగత్ నగర్ భగవతి స్కూల్, నగరంలోని ట్రీనిటి కళాశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. నేరుగా పట్ట బద్రులు, ఉపాధ్యాయులను కలిసి బీజేపీ పార్టీ చేపట్టిన దేశ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ... ఓట్లను అభ్యర్థించారు. భారతీయ జనతా పార్టీ కి ఎల్లప్పుడు మీ మద్దతు ఉండాలని కోరారు. పట్టబద్రుల నుండి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయుల అభ్యర్థి మల్క కొమురయ్యలకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం లోనే పట్టబద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే భారతీయ జనతా పార్టీ కి మీ మద్దతు ప్రకటించి మీ ఓటుతో ఇద్దరు అభ్యర్థులను గెలిపించి...చట్ట సభలకు పంపాలన్నారు. బీజేపీ పార్టీ ప్రభుత్వం లోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి... సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే భారత దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కూడ భారతీయ జనతా పార్టీ కి చాలా ఆదరణ ఉందని... రోబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే రానుందని ఆశా భావం వ్యక్తం చేశారు. మీ అందరి మద్దతు కూడ భారతీయ జనతా పార్టీ కి ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీజేపీ మాజీ కార్పోరేటర్ శ్రీదేవి చంద్రమౌళి, నాయకులు కన్నం శ్రీనివాస్, అశోక్, ఉపేంధర్, కిరణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారంలో రోడ్డేక్కిన పాడి రైతులు





**వేములవాడ**
కరీంనగర్ డైయిరీ సీజ్ చేయడంతో తమ బ్రతుకులు రోడ్డున పడతాయని ఆవేదనవెంటనే సిజ్ చేసిన డైయిరీ ని పునరుద్ధరించాలని రోడుపై బైటాయించిన పాడి రైతులుప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఆందోళన స్థలానికి చేరుకున్న వేములవాడ పట్టణపట్టణ సిఐ వీరప్రసాద్‌బి.వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని కరీంనగర్ డైయిరీ పర్మిషన్ లేదనే కారణంతో గురువారం అధికారులు సీజ్ చేశారని పాడి రైతులు సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా ఏ విధంగా డైయిరీని సీజ్ చేస్తారని, డైరీ లేకుండా తమ పాలు ఇలా విక్రయించుకోవాలని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించారు. విషయం తెలుసుకున్న వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రమేష్, వెంకటరాజాం లు పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రైతులను సమదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు వచ్చి సీజ్ చేసిన డైరీని ప్రారంభించాలని డిమాండ్ చేయడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. సంబంధిత అధికారులు రావాలంటూ పాడి రైతులు ధర్నా నిర్వహిస్తున్నారు. వివరాలు సేకరించి ఉన్న తాధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు విరమించారు .కరీంనగర్ డైయిరీ సీజ్ చేయడంతో తమ బ్రతుకులు రోడ్డున పడతాయని ఆవేదనవెంటనే సిజ్ చేసిన డైయిరీ ని పునరుద్ధరించాలని రోడ్డు పై బైటాయించిన పాడి రైతులుప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఆందోళన స్థలానికి చేరుకున్న వేములవాడ పట్టణపట్టణ సిఐ వీరప్రసాద్‌బి. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని కరీంనగర్ డైయిరీ పర్మిషన్ లేదనే కారణంతో గురువారం అధికారులు సీజ్ చేశారని పాడి రైతులు సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా ఏ విధంగా డైయిరీని సీజ్ చేస్తారని, డైరీ లేకుండా తమ పాలు ఇలా విక్రయించుకోవాలని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించారు. విషయం తెలుసుకున్న వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రమేష్, వెంకటరాజాం లు పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రైతులను సమదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు వచ్చి సీజ్ చేసిన డైరీని ప్రారంభించాలని డిమాండ్ చేయడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. సంబంధిత అధికారులు రావాలంటూ పాడి రైతులు ధర్నా నిర్వహిస్తున్నారు. వివరాలు సేకరించి ఉన్న తాధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు విరమించారు.

# నాణ్యమైన విద్యఅందించడం తప్పా

**-నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారం గిట్టని వారి పనే..**
**-పట్టభద్రుల ఎన్నికలకు కులాలతో సంబంధం లేదు**
**-నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**




**కరీంనగర్, ఫిబ్రవరి 20 :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిపై సామాజిక మాధ్యమాల వేదికగా కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని గౌడ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, జడ్పిటిసి మాజీ సభ్యుడు పులి లక్ష్మీపతి గౌడ్, జడ్పిటిసి మాజీ సభ్యుడు, మాల మహానాడు సిరిసిల్ల జిల్లా కన్వీనర్ బొలుమాల శంకర్, కురుమ సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు, సెస్ మాజీ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యారంగంలో ఆల్ ఫోర్స్ విద్యా సంస్థలు ఎన్నో ఉన్నత ప్రమాణాలు నెల కొల్పాయన్నారు. ఉత్తర తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్య కోసం విజయవాడ, గుంటూరు లాంటి పట్టణాలకు తరలి వెళ్లే పరిస్థితుల నుండి స్థానికంగా విద్యనభ్యసించే పరిస్థితిని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు కల్పించాయన్నారు. విద్యాసంస్థల ఏర్పాటుకు నరేందర్ రెడ్డి ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం ఆశించలేదని, సంస్థల ఏర్పాటు కోసం స్థలాలు కోరలేదని తెలిపారు. గ్రామీణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ఆయన ట్యూషన్లు చెప్పే స్థితి నుండి ఉత్తర తెలంగాణకే పరిమితం కాకుండా, ఇతర రాష్ట్రాలలోను. విద్యాసంస్థలు నెలకొల్పే స్థాయికి ఎదిగారన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన వేలాదిమంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన విషయాన్ని గుర్తు చేశారు. అంకితభావం, నాణ్యమైన విద్య ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఎదుగుదలకు ముఖ్య కారణం అన్నారు. ఈనెల 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతుడు, విద్యావంతుల పరిస్థితులు తెలిసిన నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు నరేందర్ రెడ్డి ఆశించి భంగపడినప్పటికీ, పార్టీ నిర్ణయానికి కట్టుబడి నిబద్ధత కలిగిన కార్యకర్తగాపనిచేస్తూ వచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే, సమస్యలపై నిలదీసే అవకాశంపట్టభద్రులకు కలుగుతుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కులాలకు సంబంధించింది కాదని వారు చెప్పారు. మేధావులు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు. గత ఎన్నికల్లో జీవన్ రెడ్డిని గెలిపించిన మాదిరిగానే ఈ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము నాలుగు ఉమ్మడి జిల్లాలు పర్యటించామని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల నుండి అనూహ్య మద్దతు లభిస్తున్నదన్నారు. అన్ని రాజకీయ పార్టీలలో విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కేవలం ఆల్ఫోర్స్ అధినేత విషయంలో కొందరు పని కట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని హితవు పలికారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ వియోగాధరునిపై ఆధారపడి ఉంటుంది

**-శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.జాస్తీ రవి కుమార్.**




**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 20 :** అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఎ బి జి పి) స్వర్ణ (50 వసంతాలు) జయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం రోజున తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో వినియోగదారుల చట్టం పై అవగాహన సదస్సు ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే ఆని వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని, మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకొని అవసరమైన టాక్స్ కట్టినట్లయితే మోసపోకుండా ఉండే అవకాశంతో పాటుగా మనం కట్టిన టాక్స్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా, ప్రభుత్వం వెచ్చిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశనుండి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని తోటి వారికి సహకారం ఆదించాలని సూచించారు. రోడ్డు ప్రమాధాలు జరుగకుండా ఉండటానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వస్తువులు కోనేముందు నాణ్యత, వారంటీ, గ్యారంటీ, అన్ని తెలుసుకొని సరైన రసీదు పొందాలని తెలిపారు. కార్యక్రమ ముఖ్య వ్యక్త గా విచ్చేసిన ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. నిరంజనా చారీ మాట్లాడుతూ వినియోగదారులు తప్పుడు ప్రకటనలతో తప్పు దారి పడుతూ, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు అధిక ధరలకు పొంది మోసపోవడం జరుగుతుందనీ, అందుకోసం వినియోగహరు రక్షణ చట్టం ప్రతి ఒక్కరు తెలుసుకొని ఇతరులకు అవగాహనా కల్పించాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 లోని ఆరు (6) ప్రాథమిక హక్కులైన భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంచుకునే హక్కు, వినబడే హక్కు, పరిష్కారాన్ని కోరే హక్కు, వినియోగదారుల విద్యా హక్కులపైన విశ్లేషణ చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ గురించి ఈ సందర్భంగాతెలియజేశారు..వినియోగదారుల అవగాహన హక్కు కాదు - ఒక విధి అని జాగో గ్రాహక్ జాగో అంటూ దేశ ప్రజలను చైతన్య పరచడంలో ఏ బి జి పి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆ దిశలో అనేక కార్యక్రమాలు ఏ బి జి పీ అనేక చైతన్య కార్య క్రమాలు చేపట్టడం అనంతరం అఖిల భారతీయ గ్రాహక్ పంచా యతీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ ప్రకటించారు. అధ్యక్షులు గా నలువాలా రాజేందర్, ఉపాధ్య క్షులు హరి ప్రసాద్, భగవాన్ రెడ్డి, గంద్ర సత్య నారాయణ రావు, కార్యదర్శి సురభి శ్రీధర్, సహాయ కార్యదర్శులు చిదురాల రామ్ మోహ న్, రాపర్తి శ్రీనివాస్, కృష్ణమూర్తి, ప్రచార కార్య దర్శి కొత్తకొండ సాయికృష్ణ సభ్యులుగా దండే శ్రీనివాస్, అన్నాడి అశోక్ రెడ్డి, కంది శ్రీనివాస్, అంజిరెడ్డి, కుమారస్వామి లు ఎన్నికయ్యారు. ఈ కారిక్రమంలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి, అఖిల భారతీయ గ్రహాక్ పంచాయత్ బాద్యులు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, గంద్ర సత్యనారాయణ రావు, సురభి శ్రీధర్, హరి ప్రసాద్, కొత్తకొండ సాయికృష్ణ,చిదురాల రామ్ మోహన్,అంజిరెడ్డి,కుమారస్వామి, కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ సేవాలాల్ దేవాలయం మొదటి వార్షికోత్సవం.



**సంగారెడ్డి :**
సంగారెడ్డి మండలం గుడితండా గ్రామ పంచాయతీ వకీల్ తండాలో శ్రీజగదాంబ సేవాలాల్ దేవాలయం మొదటి వార్షికోత్సవం పుస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బోనాల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గుడితండా మాజీ గ్రామ సర్పంచ్ లక్ష్మి బాయి, దుల్యా నాయక్ సహకారంతో నిర్మించిన ఆలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా మహిళల డప్పు చప్పుల్లతో మహిళల బోనాలతో ఊరేగింపు మహోత్సవం వైభవంగా నిర్వహించి జగదాంబ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సోమ్లా నాయక్, రాంచందర్ నాయక్, వి శ్రీను, బిల్యా, వి. రాములుకే. ప్రభుకుమార్, విజేందర్, ప్రవీణ్, రాజు, ప్రకాష్, పరమేష్, విశాల్ నాయక్ మరియు మహిళలు యువ కులు పాల్గొన్నారు.

# జకర్ అలి, తౌహిద్ అర్ధ శతకాలు.. ఆరో వికెట్ కు 130 పరుగులు జోడింపు

దుబాయ్ లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో ఇద్దరు బంగ్లా బ్యాటర్లు అర్ధశతకాలు పూర్తి చేసుకున్నారు.. 35 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయిన దశలో క్రీజ్ లోకి వచ్చిన జకర్ అలి , తౌహిద్ లు బంగ్లా కుప్పకూలకుండా అడ్డుకున్నారు.. ఈ ఇద్దరు కలసి స్కోర్ బోర్డును పరుగు పెట్టించారు.. భారత్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొని ఇద్దరు అర్ధశతకాలను పూర్తి చేసుకున్నారు.. ఆరో వికెట్ కి ఇద్దరు ఇప్పటికే 130 పరుగులు జోడించారు.. ప్రస్తుతం జకర్ అలి 60, తౌహిద్ 70 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు.. ఈ జోడి విడదీసేందుకు రోహిత్ ఆరుగురు బౌలర్లను రంగంలోకి దించిన వికెట్ మాత్రం పడలేదు.. ఇక బంగ్లాదేశ్ 40 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసిందిఇక తొలి సెషన్ లో భారతీయ బౌలర్ల హవా కొనగింది. బంగ్లాదేశ్ తో జరుగుతున్న తొలి మ్యాచ్ లో బంగ్లా బ్యాటర్స్ క్రీజులో కుదురుకోనివ్వకుండానే పెవిలియన్ కు చేర్చారు. ఫేస్ బౌలర్ షమీ, హర్షిత్ రాణా లు మూడు వికెట్లు సాధించగా, స్పిన్నర్ అక్షర్ పటేల్ కూడా తన మాయాజాలంతో వికెట్లు పడగొడుతున్నాడు. బంగ్లా బ్యాటర్స్ లో హసన్ 25 చేయగా, సౌమ్య సర్కార్, శాంటో, ముష్ఫికర్ లు డకౌట్ అయ్యారు. ఇక హసన్ మీర్జా సైతం 5 పరుగులకే వికెట్ పోగొట్టుకున్నాడు. ఈ మ్యాచ్ లో ఇప్పటి వరకూ షమీ, అక్షర్ లు రెండు వికెట్ల చొప్పున పడగొట్టగా, హర్షిత్ రాణాకు ఒక వికెట్ దక్కింది.



# సారీ చెప్పిన రోహిత్.. చేతులు జోడించి..



భారత కెప్టెన్ రోహిత్ శర్మ క్షమాపణలు చెప్పాడు. సారీ అంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న తొలి మ్యాచ్‌లో ఇది చోటుచేసుకుంది. హిట్‌మ్యాన్ సారీ చెప్పింది మరెవరికో కాదు.. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కే. బంగ్లా బ్యాటింగ్ సమయంలో అక్షర్ వరుసగా రెండు బంతుల్లో 2 వికెట్లతో జోరు మీదున్నాడు. 9వ ఓవర్‌లో తంజిద్ హసన్ (25), ముష్ఫికర్ రహీం (0)ను బ్యాక్ టు బ్యాక్ పెవిలియన్‌కు పంపించాడు అక్షర్. ఆ తర్వాతి బంతికి జేకర్ అలీని కూడా దాదాపుగా ఔట్ చేయబోయాడు. అయితే రోహిత్ తప్పిదంతో హ్యాట్రిక్ మిస్ చేసుకున్నాడు అక్షర్.

జేకర్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్స్‌లో నిల్చున్న రోహిత్ జారవిడిచాడు. చేతుల్లోకి వచ్చిన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఈజీ క్యాచ్‌ను వదిలేయడంతో టీమ్ ఆటగాళ్లంతా నిరాశలో కూరుకుపోయారు. హిట్‌మ్యాన్ కూడా కోపం తట్టుకోలేకపోయాడు. తప్పు చేశానంటూ నేలను గట్టిగా కొట్టాడు. అనంతరం ఎలాగోలా సంభాళించుకున్నాడు. హ్యాట్రిక్ వచ్చేసిందని ఎంతో ఆశగా చూసిన అక్షర్ నిరాశలో కూరుకుపోవడంతో అతడికి సారీ చెప్పాడు రోహిత్. చేతులు జోడించి అతడి వైపు చూస్తూ క్షమాపణలు చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, బంగ్లాదేశ్ ప్రస్తుతం 21.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 84 పరుగులతో ఉంది. జేకర్ అలీ (24 నాటౌట్), తౌహిద్ హృదయ్ (26 నాటౌట్) ఇప్పుడు క్రీజులో ఉన్నారు.

# భారత్-పాక్ మ్యాచ్.. గెలవాలంటే అదొక్కటే మార్గం అంటున్న షోయబ్ అక్తర్

భారత్ వర్సెస్ పాకిస్థాన్.. క్రికెట్‌లో టాప్ ఫైట్స్‌లో మొదటి వరుసలో నిలిచే పోరు ఇది. ఈ చిరకాల ప్రత్యర్థులు బరిలోకి దిగి కొదమసింహాల్లా కొట్లాడుతుంటే చూడాలని ప్రతి అభిమాని కోరుకుంటాడు. ఇరు దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా ఉన్న వైరికి తోడు గ్రౌండ్‌లోకి దిగితే ఆఖరి వరకు పోరాడే తీరు, ఓటమిని ఒప్పుకోని తత్వం ఈ మ్యాచులపై ఎక్కడలేని ఆసక్తిని రేపుతాయి. అలాంటిది ఐసీసీ ఈవెంట్స్‌లో తలపడితే ఎగ్జయిట్‌మెంట్ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫిబ్రవరి 23న ఈ రెండు హేమాహేమీలు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ లెజెండ్ షోయబ్ అక్తర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

భారత్-పాక్ మ్యాచ్‌కు ముందు అక్తర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. టీమిండియా మీద నెగ్గాలంటే దూకుడు ఒక్కటే మార్గమని.. అటాకింగ్ అప్రోచ్‌తో మెన్ ఇన్ బ్లూను



కట్టిపడేయాలని తమ దేశ ఆటగాళ్లకు సూచించాడు అక్తర్. న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్‌లో ఓడిన పాక్ సెమీస్‌కు వెళ్లాలంటే భారత్ మీద తప్పక గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రిజ్వాన్ సేనకు పలు సూచనలు చేశాడు అక్తర్. భారత్ చాలా బలమైన జట్టు అని.. ఆ టీమ్‌ను ఓడించాలంటే అగ్రెసివ్‌గా ఆడటం తప్ప వేరే ఆప్షన్ లేదని సజెషన్ ఇచ్చాడు.

దూకుడు మంత్రమే శరణ్యం!కివీస్‌తో మ్యాచ్‌లో మాదిరిగా నెమ్మదిగా ఆడతామంటే కుదరదని.. భారత్ మీద దూకుడు మంత్రం మాత్రమే పని చేస్తుందన్నాడు అక్తర్. పాక్ టీమ్‌లో పెద్దగా ఇంపాక్ట్ ప్లేయర్లు లేరని.. స్ట్రైక్ రేట్ కూడా స్లోగా ఉందని, ఇలాగైతే కుదరదన్నాడు. మెన్ ఇన్ బ్లూను ఓడించాలంటే అటాకింగ్ తప్ప వేరే దారే లేదన్నాడు. తొలి మ్యాచ్ తప్పులు రిపీట్ కాకుండా చూసుకోవాలని అన్నాడు. అయితే అక్తర్ మాటలు విన్న నెటిజన్స్ కౌంటర్స్ ఇస్తున్నారు. దూకుడు మంత్రంతో భారత్‌ను ఆపలేరని అంటున్నారు. భారత్ అదే తీరులో అగ్రెసివ్‌గా ఆడుతుందని.. రెచ్చగొడితే ఊరుకునేది లేదని గట్టిగా ఇచ్చిపడేస్తున్నారు.

# బంగ్లాతో మ్యాచ్.. ప్లేయింగ్ 11లో వాళ్లకు చాన్స్ ఇవ్వని రోహిత్




చాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత ప్రయాణం మొదలైంది. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతోంది రోహిత్ సేన. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ వైవిధ్యమైన ప్లేయింగ్ ఎలెవన్‌తో వెళ్లడం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ ఓపెనర్లుగా టీమ్‌లో ఉండటం కామనే. ఆ తర్వాత విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్ బాధ్యతలు చూసుకోవడం ఊహించిందే. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఎంపిక కూడా గెస్ చేసినవే. కానీ చివరి ముగ్గురు ఆటగాళ్ల ఎంపికలో టీమ్ మేనేజ్‌మెంట్ ట్విస్ట్ ఇచ్చింది. చివరి క్షణంలో ట్విస్ట్!భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో అనూహ్యంగా యంగ్ పేసర్ హర్షిత్ రాణా చోటు దక్కించుకున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో చాన్నాళ్లుగా రాణిస్తూ వస్తున్న లెఫ్టార్మ్ సీమర్ అర్ష్‌దీప్ సింగ్ జట్టులో తప్పక ఉంటాడని అంతా భావించారు. ఎడమచేతి వాటం పేసర్ కాబట్టి కూర్పులో వైవిధ్యం ఉంటుందని అనుకున్నారు. కానీ అతడ్ని కాదని యువ బౌలర్ రాణాను తీసుకున్నారు. రాణా వస్తే షమి ఉండడని అనుకుంటే అతడికి కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించింది టీమ్ మేనేజ్‌మెంట్. ప్రధాన స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకోవడం పక్కా అని వార్తలు వచ్చాయి. అయితే సారథి రోహిత్ బాగా నమ్మే కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లోకి ఎంట్రీ ఇచ్చాడు. మొత్తంగా ఒక స్పిన్నర్, ఇద్దరు పేసర్లు, ముగ్గురు ఆల్‌రౌండర్లు, కూర్పుతోనే బరిలోకి దిగింది భారత్.

# ఈ క్రికెటర్ భార్యను చూశారా..?.. హీరోయిన్ కూడా సరిపోదు..!



బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ గురించి ప్రపంచవ్యాప్తంగా అందరికీ తెలిసిందే. బంగ్లా జట్టులో స్టార్ ఆల్ రౌండర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. క్రికెట్ లోనే కాదు.. రాజకీయాల్లోకి వచ్చి సత్తా చాటాడు షకీబ్ హల్ హసన్. గతేడాది బంగ్లాదేశ్ లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన షకీబ్ 1,85,388 ఓట్లతో భారీ విజయం సాధించాడు. అవామీ లీగ్ పార్టీ తరపున మగురా-1 స్థానం నుంచి పోటీ చేసి గెలిచాడు. ఇక షకీబ్‌కు వివాదాలు కొత్తేమి కాదు. కోపాన్ని కంట్రోల్ చేసుకోలేక అతడు ఎన్నోసార్లు విమర్శలపాలయ్యాడు.అయితే ఈ స్టార్ క్రికెటర్ కు ఓ అందమైన భార్య ఉందని మీకు తెలుసా.. ? ఈమె ముందు హీరోయిన్ కూడా సరిపోదు. ఈమె పేరు ఉమ్మె అహ్మద్ షిషిర్. వీళ్ల లవ్ జర్నీ 2010లో ప్రారంభం అయింది. షకీబ్, షిషిర్ మొదట ఇంగ్లాండ్ లో పరిచయం అయ్యారు. వీళ్లిద్దరూ ఒకే హొటల్ లో బస చేశారు. అక్కడ వీరి పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత పరిచయం కాస్త ప్రేమగా మారింది. షిషిర్ బంగ్లాదేశ్ లోనే పుట్టినా.. 10ఏళ్ల వయసులోనే ఆమె తన కుటుంబంతో కలిసి అమెరికాకు వచ్చింది. అక్కడే యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో డిగ్రీ సాధించింది.ఇక షకీబ్, షిషిర్ ల వివాహం డిసెంబర్ 12, 2012లో కొద్దిమంది కుటుంబసభ్యులు, స్నేహితుల మధ్య జరిగింది. ప్రస్తుతం ఆమె మోడలింగ్ లో బిజీగా ఉంది. సోషల్ మీడియా ఖాతాలో ఆమెకు 2.4 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఈ జంటకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు అలయానా, ఎయిజా, ఎర్రమ్.

# పాకిస్తాన్.. పారా హుషార్

ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ తన తొలి మ్యాచ్ ఆడుతోంది. బంగ్లాదేశ్‌ను ఢీకొడుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం దీనికి వేదిక. ఆదివారం నాడు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఎదుర్కొనాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియా చెలరేగుతోంది. బంగ్లాదేశ్‌పై తడాఖా చూపుతోంది.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగింది బంగ్లాదేశ్. ఆ నిర్ణయం శుద్ధ దండగ అనే విషయం ఇన్నింగ్ ఆరంభంలోనే వికెట్లను కోల్పోయింద బంగ్లా. తొలి రెండు ఓవర్లలో రెండు వికెట్లు పడ్డాయి. ఈ రెండింటినీ కూడా ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ షమీ, హర్షిత్



రాణా తమ ఖాతాలో వేసుకున్నారు.తొలి ఓవర్ చివరి బంతికి ఓపెనర్ సౌమ్యా సర్కార్‌ను పెవిలియన్ దారి పట్టించాడు షమీ. అతను వేసిన సీమింగ్ డెలివరీని వైడ్ మిడాఫ్ దిశగా డ్రైవ్ చేయబోయాడు సౌమ్యా సర్కార్. టైమింగ్ మిస్ అయ్యాడు. అంతే- బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న ఆ బంతి నేరుగా వెళ్లి వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ చేతిలో వాలింది. దీనితో ఒక పరుగు వద్ద తొలి వికెట్ కోల్పోయింది బంగ్లాదేశ్.రెండో ఓవర్‌లోనూ మరో షాక్ తగిలిందా జట్టుకు. ఈ సారి హర్షిత్ రాణా వంతు. ఆ ఓవర్ నాలుగో బంతికి నాజ్ముల్ హొస్సైన్ శాంటో అవుట్ అయ్యాడు. రాణా వేసిన వైడ్ అవుట్ స్వింగర్ డెలివరీని కవర్ డ్రైవ్ ఆడబోయాడు. బంతి సరిగ్గా బ్యాట్ మీదికి రాకముందే షాట్ ఆడాడు. గాల్లోకి లేచిన ఆ బంతిని సులువుగా అందుకున్నాడు విరాట్ కోహ్లీ. దీనితో రెండు పరుగుల వద్ద రెండో వికెట్ పడింది.ప్రస్తుతం మెహదీ హసన్ మిరాజ్, తన్జిద్ హసన్ క్రీజ్‌లో ఉన్నారు. వీరిలో హసన్ దూకుడుగా ఆడుతున్నాడు. 16 బంతుల్లో మూడు ఫోర్లతో 17 పరుగులు చేశాడు. ఈ బౌలింగ్ తడాఖా పాకిస్తాన్‌కు డేంజరస్ బెల్స్ పంపించినట్టయింది.

# అత్యధిక సార్లు డోపింగ్ టెస్ట్ ఎదుర్కొన్న టీమిండియా క్రికెటర్ ఎవరో తెలుసా..?



డోపింగ్ టెస్టు అనేది క్రీడాకారులు నిషిద్ధమైన మందులు లేదా పదార్థాలను ఉపయోగించారో లేదో నిర్ధారించడానికి చేసే ఒక పరీక్ష. ఇది క్రీడల్లో సమానత్వాన్ని కాపాడటానికి మరియు క్రీడాకారుల ఆరోగ్యాన్ని రక్షించడానికి చాలా ముఖ్యమైన ది.డోపింగ్ అంటే క్రీడా పనితీరును మెరుగుపరచడానికి నిషిద్ధమైన మందులు లేదా పదార్థాలను ఉపయోగించడం. ఈ పదార్థాలు కండరాల పెరుగుదల, శక్తి స్థాయిలను పెంచడం లేదా నొప్పిని తగ్గించడం వంటివి చేస్తాయి.భారత క్రికెట్ జట్టులో అత్యధిక సార్లు డోపింగ్ టెస్ట్ ఎదుర్కొన్న ఆటగాడు రోహిత్ శర్మ. అతను ఆరుసార్లు డోపింగ్ పరీక్షలకు హాజరయ్యాడు.2023 సంవత్సరం మొదటి ఐదు నెలల్లో భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా మూడుసార్లు డోప్ టెస్ట్ కోసం తన నమూనాను అందించాడు. ఈ విధంగా జడేజా అత్యధికంగా డోట్ టెస్ట్‌లకు హాజరైన క్రికెటర్‌గా నిలిచాడు.ఛతేశ్వర్ పుజారా, సూర్యకుమార్ యాదవ్ ఒక్కోసారి పరీక్షలు జరిగాయి. విరాట్ కోహ్లీపై మాత్రం ఒక్కసారి కూడా డోపింగ్ పరీక్షలు జరుగలేదు.మహిళా క్రికెటర్లలో హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధన మూడు సార్లు డోపింగ్ పరీక్షలు ఎదుర్కొన్నారు.ఇటీవల యాంటీ డోపింగ్ ఏజెన్సీ(నాడా) 2025 సంవత్సరానికిగానూ.. 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్'లో అథ్లెట్ల జాబితాను సిద్ధం చేసింది. ఈ జాబితాలో టీమిండియా స్టార్ ఆటగాళ్ల పేర్లను సైతం చేర్చింది. సూర్య, బుమ్రా, గిల్, పంత్, పాండ్యాతోపాటు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, అర్ష్‌దీప్ సింగ్, సంజూ శాంసన్, తిలక్ వర్మలను కొత్త లిస్ట్‌లో చేర్చారు. ఈ లిస్ట్‌లో మహిళా క్రికెటర్ల పేర్లు కూడా ఉన్నారు. షెఫాలీ వర్మ, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, పేసర్ రేణుక సింగ్‌ల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ జాబితాలోని క్రికెటర్ల నుంచి యూరిన్ శాంపిల్స్ సేకరించి డోపింగ్ టెస్టు నిర్వహించడం జరిగింది.

# మరో స్టార్ క్రికెటర్ విడాకులు.. 14 ఏళ్ల బంధానికి గుడ్ బై

ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య అధికమవుతోంది. ముఖ్యంగా సినీ సెలబ్రిటీలు విడాకులు తీసుకుంటు న్నారు. ఈ రోజున ఏ సెలబ్రిటీ విడాకులు ప్రకటిస్తారో అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.తాజాగా సినిమా వారికి ఏమాత్రం తీసిపోని విధంగా టీమిండియా క్రికెటర్లు సైతం



విడాకులు తీసుక ంటున్నారు. ఇప్పటికే చాలామంది టీమిండి యా క్రికెటర్లు , తమ భార్యలకు విడాకులు ఇచ్చారు.కొంతమంది క్రికెటర్లు ఇదే బాటలో పయ నిస్తున్నారు.టీమిండియా క్రికెటర్లు విడాకులు తీసుకుంటున్నారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

టీమిండియా స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ వైవాహిక జీవితం గురించి గత కొద్దిరోజులుగా అనేక వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. మరో టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా తన వైవాహిక జీవితానికి గుడ్ బై చెప్పబోతున్నారంటూ ప్రచారం మొదలైంది.వీరిద్దరు సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్ ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరినట్టయింది. తాజాగా మరో క్రికెటర్ విడాకుల బాట పట్టారు.దక్షిణాఫ్రికా మాజీ స్టార్ క్రికెటర్ జేపీ డుమిని తన వైవాహిక చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ‘పింక్’ విషయంలోనే అలా జరిగిందంటూ నటి భావోద్వేగం

‘పింక్’ చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీమాత్రమేనని అన్నారు.“ ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. ‘పింక్’ చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.ఈ సినిమా



రచయిత సూజిత్ నా బాధను అర్థం చేసుకున్నారు. “బాధపడకు.. సినిమా పూర్తి కానివ్వు. నీకు రావాల్సిన గుర్తింపు వస్తుందిలే” అని ధైర్యం చెప్పారు. ప్రమోషన్స్‌లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదుర్కొన్నా. అందరూ తాప్సీ పైనే ఫోకస్ పెట్టేవాళ్లు. ఇదంతా పీఆర్ స్ట్రాటజీ అని అర్థం చేసుకోవడానికి నాకు చాలా సమయం పట్టింది. ఎందుకంటే పీఆర్‌కు నేను దూరం. నా వర్క్‌పై నాకు పూర్తి నమ్మకం. ప్రేక్షకులని తప్పకుండా నన్ను ఆదరిస్తారని నమ్మా. ఆ సినిమా తర్వాత పీఆర్ గేమ్‌పై ఫోకస్ పెట్టా” అని కీర్తి అన్నారు.అనిరుద్ధారాయ్ తెరకెక్కించిన చిత్రం ‘పింక్’. ఢిల్లీలో ముగ్గురమ్మాయిలకు ఎదురైన చేదు సంఘటన నేపథ్యంలో సాగే కథతో రూపొందిన ఈ సినిమా 2016లో విడుదలైంది. మంచి వసూళ్లతోపాటు పలు పురస్కారాలు దక్కించుకుంది. ‘బెస్ట్ ఫిల్మ్ ఆన్ సోషల్ ఇష్యూస్’ కేటగిరీలో జాతీయ పురస్కారం సొంతం చేసుకుంది. తమిళ్‌లో అజిత్ హీరోగా ‘నేర్కొండ పార్వై’ తెలుగులో పవన్‌కల్యాణ్ హీరోగా ‘వకీల్‌సాబ్’ టైటిళ్లతో రీమేక్ అయి దక్షిణాది ప్రేక్షకులనూ అలరించింది సినిమా.

# బన్నీ సాధించిన మరో ఘనత.. ఏకంగా హాలీవుడ్‌లో..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప’ చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. పముఖ సినిమా మ్యాగజైన్ ‘ది హాలీవుడ్ రిపోర్టర్’ ఇప్పుడు ‘ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా’ పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. ‘సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్” పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు.

# సినిమా ఏదైనా సరే.. ఇకపై అసభ్యత ఉండదు

ఇటీవల విశ్వక్‌సేన్ నటించగా విడుదలైన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడలేదని, ఇక నుంచి ప్రేక్షకులు మెచ్చేలా చేస్తానని ఓ లేఖ విడుదల చేశారు. రామ్ నారాయణ్ దర్శక త్వంలో ఆయన నటించిన తాజా చిత్రం ‘లైలా’ గత వారం ప్రేక్షకుల ఘోర పరాజయాన్ని అందుకుంది. దీంతో తనని ఆదరిస్తున్న ప్రేక్షకులను ఉద్దేశిస్తూ విశ్వక్ ఒక ప్రకటన విడు దల చేశాడు.‘అందరికీ నమస్కారం.. ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శను పూర్తిగా అంగీకరిస్తున్నా. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన నా అభిమానులకు, నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే. కానీ, ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్, మాస్ ఏదైనా సరే, అసభ్యత ఉండదు.



నేను ఒక చెడు సినిమా తీస్తే, నన్ను విమర్శించే హక్కు పూర్తిగా మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే (ప్రేక్షకులు)”“నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు, నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అలాగే, నా కథానాయకులు దర్శకులు, రచయితలు నా వెన్నెముకగా నిలిచి, నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు. త్వరలోనే మరొక బలమైన కథతో ముందుకు వస్తా. నా మంచి, చెడు కాలాల్లో నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

# వార్-2 అప్‌డేట్ ఇదే..



బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘వార్ 2’ అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. “వార్ 2’ షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. ‘వార్ 2’లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. ‘పఠాన్ 2’ కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. ” అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. సినిమా టికెట్‌లుహృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం ‘వార్’. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా ‘వార్2’ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా వస్తున్నాయి.

# ధీరుడి కథ అందరికీ చేరువ కావాలనే ఉద్దేశం..



చిన్నా, పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వారిని భావోద్వేగానికి గురి చేసిన చిత్రం ‘ఛావా’శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా బాలీవుడ్ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ చిత్రానికి దేశవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ లభిస్తుంది. ఆ పోరాట యోధుడి కథను ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చూపించారు దర్శకుడు. మరాఠా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రెండో పాలకుడి పాత్రలో విక్కీ కౌశల్ తన నటనకు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సినిమా దేశవ్యాప్తంగా అందరికీ మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో పలు రాష్ట్రాల ప్రభుత్వాలు దీనికి పన్ను మినహాయింపునిచ్చాయి.‘ఛావా’కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం తాజాగా పన్ను మినహాయింపును ప్రకటించింది. బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈ ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలిపారు. ఈ సినిమాకు మరింత ఆదరణ దక్కాలని ఆయన అన్నారు. అలాగే గోవాలోనూ ఈ సినిమాకు పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక మహారాష్ట్రలోనూ ఈ సినిమాకు పన్ను మినహాయింపు కలిగించాలని వస్తున్న విజ్ఞప్తుల గురించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సానుకూలంగా స్పందించారు. “ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితంపై గొప్ప సినిమా తీసినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఇంకా ఈ సినిమాను చూడలేదు. చరిత్రను ఎక్కడా వక్రీకరించకుండా దీన్ని తెరకెక్కించారు. ఈ సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీలైనంత వరకు ప్రయత్నిస్తాం” అని అన్నారు.ఈ విషయంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) దేవేంద్ర ఫడణవీస్‌కి ఇప్పటికే లేఖ రాసిన విషయం తెలిసిందే. “ఈ ధీరుడి కథ, ఆయన వారసత్వం, ధైర్యం రానున్న తరాలకు తెలియాలి. ఈ చిత్రం ఎక్కువమంది ప్రేక్షకులకు చేరుకోవాలి. ఈ ప్రభుత్వం ‘ధర్మో రక్షతి రక్షితః’ను బలంగా విశ్వసిస్తుందని మేం అనుకుంటున్నాం. ఈ చిత్రం ఇదే భావాన్ని చూపుతోంది. దీనికి ఆదరణ పెరగాలి ఈ చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం” అని లేఖలో పేర్కొంది.


# తారక్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. నీల్ మొదలెట్టాడు



ఎన్టీఆర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. గతేడాది పూజా కార్యక్రమాలతో ఈ సినిమా మొదలైంది. అయితే ఇప్పటిదాకా సెట్స్ మీదకు వెళ్లలేదు. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలు కాబోతుందని, ఎన్టీఆర్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని, వచ్చే నెల మొదటివారంలో ఎన్టీఆర్ సెట్‌లో అడుగుపెటతారని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.“భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది” అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలు సైతం పంచుకుంది. ఫొటోలో ప్రశాంత్ నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని తెలుస్తోంది. తారక్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనుంది.

# నేను అలా చేశా.. మీరు చేసి చూడండి.. మళ్లీ మళ్లీ చేస్తారు

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు.“మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్‌సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి” అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానా



యికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన ‘సిటడెల్ : హనీ బన్నీ’ ప్రేక్షకులను అలరించింది.

# రెండేళ్లు జైల్లో ఉన్న స్టార్ హీరో కోడలు.. ఏం చేసిందో తెలుసా..?



ఓ స్టార్ హీరో కోడలు రెండేళ్లు జైలు జీవితం గడిపారనే విషయం మీకు తెలుసా..? బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ కోడలు రెండేళ్లు జైలు జీవితం గడిపారు. అమితాబ్ కోడలంటే ఐశ్వర్య రాయ్ అనుకుంటే మీరు పొరపాటు పడినట్టే. అమితాబ్‌కు కోడలు వరుస అయ్యే తిలోత్తమ శోమ్ అనే అమ్మాయి రెండేళ్లు జైలు జీవితాన్ని అనుభవించారు. బచ్చన్ ఫ్యామిలీకి చెందిన కునాల్ అనే వ్యక్తిని తిలోత్తమ వివాహం చేసుకున్నారు.ఇలా అమితాబ్ బచ్చన్‌కు తిలోత్తమ కోడలు వరుస అవుతుంది.తిలోత్తమ, కునాల్ పెళ్లికి బచ్చన్ ఫ్యామిలీ మొత్తం హాజరైంది.అయితే కునాల్‌తో డేటింగ్ చేసేటప్పుడు, అతడికి బచ్చన్ ఫ్యామిలీతో ఉన్న కనెక్షన్ గురించి తనకు తెలియదని తిలోత్తమ ఓ సందర్భంలో చెప్పింది.తిలోత్తమ కొన్ని సినిమాల్లో కూడా నటించింది. 2001లో ‘మాన్‌సూన్ వెడ్డింగ్’తో తిలోత్తమ కెరీర్ ప్రారంభమైంది. అక్కడి నుంచి అనేక సినిమాలు, షోలు, ఓటీటీ సిరీస్‌లలో నటించి ప్రేక్షకులను మెప్పించింది.మెంటల్‌హుడ్, ఢిల్లీ క్రైమ్, ది నైట్ మేనేజర్, కోటా ఫ్యాక్టరీ, లస్ట్ స్టోరీస్ 2 వంటి సినిమాల్లో తిలోత్తమ నటించారు.ఆమె సర్ చిత్రంలో ఇంటి పనిమనిషి పాత్రను పోషించినందుకు ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డును గెలుచుకుంది.ఇదిలా ఉంటే తాను రెండేళ్లు జైలులో ఉన్నట్టు తిలోత్తమ శోమ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861